




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 245 పేజీలు : 10+4 వెల : 6.50






ఇదే మన తెలంగాణ



నాడు నీళ్లు లేక
బీళ్ళయిన నేలలో

నేడు బంగారు పంటలు
పండించాం

మనుగడే ప్రశ్నార్థకమైన సమయంలో ముందుకు సాగాలనే నిశ్చయించుకున్నాం... తెలంగాణ భవిష్యత్తు గురించి అనుమానాలు లేవనెత్తినవాళ్ళే, ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారు... పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశానికే మార్గనిర్దేశనం చేస్తున్నది... ఇది గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** దార్శనికతకు నిదర్శనం.

ప్రతి ప్రయత్నాన్ని తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా... ప్రతి నిర్మాణాన్ని తెలంగాణ అభివృద్ధికి గుర్తుగా... ప్రతి అవకాశాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మలచుకుంటున్న చారిత్రక సందర్భం.

తెలంగాణ సాధించిన సర్వతోముఖాభివృద్ధి ప్రపంచ చరిత్రలో ఓ మరపురాని విజయం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా మరింత బలోపేతం చేస్తూ సాగుతున్నది ఈ జైత్రయాత్ర.

**తెలంగాణ రాష్ట్రం**
సుసంపన్నమైంది
**తెలంగాణ ప్రజల**
స్వప్నం సాకారమైంది

జారీ చేసినవారు: స్పెషల్ కమీషనర్, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

గ్రామాల స్వావలంబన, రైతన్నల సంక్షేమంతో
తెలంగాణ పురోగమిస్తోంది.



# ఇదే మన తెలంగాణ



## తరతరాల దాహార్తికి శాశ్వత పరిష్కారం

*పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు*

- 6 కరవు పీడిత జిల్లాలకు ప్రయోజనం
- 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు
- 1,225 గ్రామాలకు రక్షిత మంచినీరు
- 3 టీఎంసీల నీరు పారిశ్రామిక అవసరాలకు
- హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు



## రైతు ఋణ భారాలకి సెలవు

*రైతుబంధు*

- రూ. 10 వేలు ఏడాదికి ఎకరాకు రైతుకు పెట్టుబడి సాయం
- రూ. 73,815 కోట్లు నేరుగా రైతుల ఖాతాలకు బదిలీ
- 70,54,000 మంది రైతులకు ప్రయోజనం
- ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా రైతు సంక్షేమం
- రైతులకు రూ. 37 వేల కోట్ల పంట ఋణాలు మాఫీ



## వర్షం పై ఆధారపడకుండా రైతుకు సాగునీరు

*మిషన్ కాకతీయ*

- 46,531 చెరువులు, కుంటల పునరుజ్జీవంతో ఏడాది పొడుగునా నీరు
- 15 లక్షల ఎకరాలకు సాగునీరు
- భూగర్భ జలాల లభ్యత పెంపుకు పటిష్ఠ చర్యలు
- కరువుపీడిత ప్రాంతాలు సస్యశ్యామలం





## ఒక్క పంటే కష్టంగా పండే నేలలో ఏడాదికి మూడు పంటలు

*కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్*

- ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
- 45 లక్షల ఎకరాలకు సాగునీరు
- హైదరాబాద్ నగరానికి తాగునీరు
- పారిశ్రామిక అవసరాలకు 15 టీఎంసీల నీరు



## ప్రతి రైతు కుటుంబానికి సురక్షితమైన భవిష్యత్తు

*రైతు బీమా*

- తెలంగాణలోని ప్రతి రైతుకు రూ. 5 లక్షల బీమా
- రైతుకు మరణం సంభవిస్తే కుటుంబానికి ఆర్థిక భరోసా
- ఇప్పటివరకు 1,02,124 రైతు కుటుంబాలకు అందిన పరిహారం



## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

*మిషన్ భగీరథ*

- తెలంగాణలో 1.06 కోట్ల గృహాలకు రక్షిత మంచినీరు
- 23,839 గ్రామీణ ఆవాసాలు , 142 నగర స్థానిక సంస్థలకు రక్షిత మంచినీటి సరఫరా
- పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంస్థలకు నల్లా కనెక్షన్లు



## స్వయం సమృద్ధి బాటలో ప్రతి గ్రామం

*పల్లె ప్రగతి*

- ప్రతిపల్లెకు అవసరమైన ట్రాక్టర్, నీటిట్యాంకర్, నర్సరీ, డంపింగ్ యార్డ్ ట్రాలీ, వైకుంఠ ధామం కేటాయింపు
- పల్లెకు కావాల్సిన వనరులన్నీ పల్లెలోనే లభ్యం
- తెలంగాణ పల్లె ప్రగతికి నిదర్శనంగా 81 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు



## అన్ని రంగాలకు నిరంతర విద్యుత్

*24X7 నాణ్యమైన కరెంటు*

- గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్
- వ్యవసాయ అవసరాలకు 24X7 ఉచిత విద్యుత్
- విద్యుత్ సరఫరాతో పారిశ్రామిక ప్రగతి
- 18,567 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యానికి, 5,347 మెగావాట్ల సౌరవిద్యుత్తు అదనం
- తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెం. 1



## సాంప్రదాయ వృత్తులకు చేయూత

*సబ్బండ వర్గాల సంక్షేమం*

- టెక్స్ టైల్ పార్కుల ఏర్పాటు, చేనేత వృత్తులవారికి 50 శాతం సబ్సిడీతో ముడి సరుకు సరఫరా
- ప్రతి గొర్రెల కాపరికి 20+1 గొర్రెల పంపిణీ
- 10.17 లక్షల మంది మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 245 పేజీలు : 10+4 వెల : 6.50


## ఎన్నికల వ్యయం పెంచండి

ఇసికి పార్టీల వినతి

ఆటో, ట్రక్కు, రోడ్‌రోలర్ వల్ల కారు గుర్తుకు నష్టం: బిఆర్ఎస్

8లో

# ఎన్డీయేలోకి వస్తానన్న కెసిఆర్



మంగళవారం ఇందూరు బహిరంగ సభలో పసుపు మొక్కలతో ప్రధాని మోడీ

## బహిరంగ సభలో ఓ 'రహస్యం' బట్టబయలు చేసిన ప్రధాని మోడీ

మునిసిపల్ ఎన్నికల్లో మద్దతు అడిగారు..

ఇవ్వనని తెగేసి చెప్పాను..

తర్వాత మళ్లీ ఢిల్లీ వచ్చి కలిశారు..

కెటిఆర్‌ను సిఎం చేస్తానంటే వద్దన్నా..

మళ్లీ వాళ్లు నా కంటపడలేదు..

బిఆర్ఎస్ దోచుకున్నది ప్రజల ముందు పెడతా

ఇందూరులో మోడీ సంచలన ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్3:** తెలంగాణలో రాజకీయ వేడి పెరిగింది. మూడు రోజుల వ్యవధిలో ప్రధాని నరేంద్రమోడీ రెండోసారి తెలంగాణలో పర్యటించారు. మంగళవారంనాడు నిజామాబాద్ ఇందూరు వేదికగా జరిగిన బిజెపి జనగర్జన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ చెప్పని ఓ రహస్యం ఇవాళ మీకు చెబుతున్నానని, ఎన్డీఏలో చేరతానని సిఎం కెసిఆర్ వెంటపడ్డారని, కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు మీకు వంద శాతం వాస్తవాన్ని చెప్పడానికే వచ్చానని ఓ సీక్రెట్‌ను బయట పెట్టారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కెసిఆర్ ఢిల్లీ వచ్చి కలిసిన విషయం తెలిపారు. కెసిఆర్ గతంలో నా దగ్గరకొచ్చి తాను చాలా చేశానని, అలిసిపోయానని, తన బాధ్యతలన్నీ మంత్రి కెటిఆర్‌కు ఇస్తానని, ఈమేరకు కెటిఆర్‌ను ఆశీర్వదించాలని కెసిఆర్ కోరిన విషయాన్ని వెల్లడించారు. ≫7



మంగళవారం ఇందూరు బహిరంగ సభకు హాజరైన జన సందోహం

## వాళ్లది తెరచాటు ఒప్పందం: పిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్3:** కాంగ్రెస్ వారితో కూడా అప్రమత్తంగా ఉండాలని,కాంగ్రెస్ ఒకసారి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాదన్నారు. బిఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో సంబంధం ఉందని, వాళ్లిద్దరు తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్,బిఆర్ఎస్‌కు ఇలాగే చీకటి ఒప్పందాలు జరిగాయన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళలకు ప్రధాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ మహిళలు నాకు అండగా ఉండబట్టే నేను మహిళా బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయగలిగానని, విపక్ష ≫7

# కెసిఆర్ ఒక ఫైటర్ ఛీటర్‌తో కలవరు..

ఎన్డీయే నుంచి ఎన్నో పార్టీలు బయటకు వచ్చేశాయి

అబద్ధాలు చెప్పి ప్రధాని పదవి గౌరవాన్ని తగ్గించారు

మోడీ విమర్శలకు మంత్రి కెటిఆర్ కౌంటర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్3:** కెసిఆర్ ఓ ఫైటర్... చీటర్‌తో ఎప్పటికీ కలవరని ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. బిజెపి అంటే బిగ్గెస్ట్ జుమ్లా పార్టీ ఇన్ ఇండియానని విమర్శించారు. ఎన్డీడీఏలో కలవాలని ఎవరూ అనుకునే పరిస్థితినే లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికే ఎన్నో పార్టీలు ఎన్డీఏ కూటమి నుంచి బయటకు వచ్చేశాయని తెఎలిపారు.నిజామాబాద్‌లో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం సాయంత్రం తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి మోడీ యాక్టింగ్‌కు ఆస్కార్ తప్పక వస్తుందని, ఇదే స్క్రిప్ట రాస్తే సినిమాకు ఇస్తే బాగా విజయవంతం అవుతుందని మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఎన్డీయే కూటమిలో ఎవరూ కలవాలని అనుకునే పరిస్థితి లేదని,ఆ కూటమిలో చేరేందుకు తామేమైనా పిచ్చికుక్కలమా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికే ఎన్నో పార్టీలు ఎన్డీఏను వీడి బయటికి వచ్చేశాయని గుర్తు చేశారు. బిజెపితో దోస్తి ఎలా ఉంటుందో టిడిపి,శిరోమణి అకాలీదళ్, జెడీయు, శివసేన చూశాయని అన్నారు. ప్రస్తుతం ఎన్డీఏలో సిబిఐ,ఈడీ,ఐటీ మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎన్డీఏను వీడిన పార్టీలపైకి ఈడీ,సిబిఐలను పంపుతున్నారని మండిపడ్డారు. బిజెపిలో చేరిన నేతలను దర్యాప్తు సంస్థలు వదిలేస్తాయని పేర్కొన్నారు. ఎన్డీయేమునిగిపోయే నావ.. అది ≫7

# రైతులకు పెన్షన్!

నెలకు రూ.2,016 పింఛన్‌కు అవకాశం

3 నుండి 5 ఎకరాల భూమి ప్రాతిపదిక

తెలంగాణ సర్కార్ కసరత్తు 8లో

'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

# విచారణ 9కి వాయిదా

ఇప్పటికే హైకోర్టు కొట్టివేసిన కేసు



**విజయవాడ, అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటి షన్‌పై సుప్రంకోర్టులో విచారణ వాయిదా పడింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల 9వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సీఐడీ అబియోగించిన కేసులపై ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టి వేసింది.దాంతో ఆయన సుప్రీం కోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా,ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది.ఈ రోజు విచార ణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్ద లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా? అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హరీశ్ స్వాలే వాదనలు విన్పించారు.అవినీతి నిరోధక చట్ట సవరణలో ప్రతి పదం సునిశితంగా పరిశీలించి నిర్ధారించారని కోర్టు దృష్టిలో పెట్టారు. కేబినేట్ నిర్ణయాలకు సీఎం ఒక్కరే బాధ్యులు కాలేరన్నారు.ఆ నిర్ణయాలు అధికార నిర్వహణలో భాగమన్నారు.అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై ప్రతీకార చర్యల నుంచి 17ఏ రక్షణ కల్పిస్తుందన్నారు.సీఐడీ తరపు న్యాయవాది ముకు ల్ రోహత్గీ వాదనలు వినిపించారు.2018 జులైలో చట్ట సవరణ వచ్చిందని, 2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు.2017లోనే కేసు ములాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు. కేసు విచారణ ముందే జరిగిందనడానికి ఆధారాలు,పత్రాలు ≫7

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

3లో

# తళుకు బెళుకులతో బరిలోకి!



ఎన్నికల ప్రచారానికి డిజిటల్ హంగులు

పోస్టర్లు, బ్యానర్లపై నేతల అనాసక్తి

7లో ఇంటింటి ప్రచారం చేస్తూనే సోషల్ మీడియాలో పోస్టులు

ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్ చానళ్లే ప్రచారాస్త్రాలు

డిజిటల్ ప్రచార రథాలతో స్మార్ట్‌గా ప్రచారం



భౌతిక శాస్త్రంలో

# ముగ్గురికి నోబెల్

అమెరికా, జర్మనీ, స్వీడన్ శాస్త్రవేత్తలకు అత్యున్నత పురస్కారం



**స్టాక్‌హోం, అక్టోబరు 3:** భౌతిక శాస్త్రంలో ప్రతి ష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీ డిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఈ యేడా ముగ్గురిని ఈ అవార్డు వరించింది. అమెరికాకు చెందిన ఫెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ సంవత్సరం నోబెల్ పురస్కా రాన్ని ప్రకటించారు. అణువుల్లో ఎలక్ట్రాన్ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడం, కాంతి తరంగాల ఆటో సెకెండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు గాను ఈ ముగ్గురిని నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సెక్రటరీ జనరల్ హన్స్ ఎలెగ్రెన్ తెలిపారు. ఈ అవార్డు కింద 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు అందజేయనున్నారు. వైద్య శాస్త్రంలో ఇద్దరికి సోమవారం నోబెల్ ≫7

# 25 వేల కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణి

రాష్ట్రంలో 18వేలకు పైగా క్రీడా ప్రాంగణాలు

కరవు నేలలో పచ్చదనంతో జలకళ

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ జెడ్పీ హైస్కూల్‌లో స్పోర్ట్స్ కిట్ల పంపిణి



స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సిఎస్ శాంతికుమారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ఒకప్పుడు కరువు, కాటకాలకు నిలయంగా ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా ఎవరు నమ్మటానికి వీలులేని విధంగా అభివృద్ధి చెంది రూపురేఖలు మారిపోయాయని, జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చదనం, చెట్లు, చెరువులు మత్తడి దుంకుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతకుమారి అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెసిఆర్ క్రీడా సామాగ్రి కిట్ల రాష్ట్రస్థాయి పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సర్వీస్‌లో కరువుతో పాటు, కళకళలాడే పాడిపంటలను రెండు మహబూబ్‌నగర్ జిల్లాలో చూశానని అన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా 18వేలకు పైగా గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని 25వేల కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్‌లను పంపిణీ చేస్తున్నామని, ఒక్కొక్క కిట్టులో 50వేల రూపాయల పైబడిన విలువైన క్రీడా సామగ్రి ఇందులో ఉన్నాయని, వీటితో పాటు టీషర్టులను సైతం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక మంది క్రీడాకారులను ఒలంపిక్ క్రీడలలో పాల్గొనేలా చేయటమే తమ ధ్యేయమన్నారు.

క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పేరు, ప్రఖ్యాతులు సంపాదించడమే కాకుండా, ప్రతివ్యక్తి రాష్ట్రంలో అరోగ్యవంతంగా జీవించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. దేశంలోనే అన్ని గ్రామాలలో క్రీడీ ప్రాంగణాలు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందని వెల్లడించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ క్రీడలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి స్పోర్ట్స్ కిట్స్ ఇస్తున్న రాష్ట్రం, దేశంలో ఏ రాష్ట్రం లేదని తెలిపారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న గొప్ప ఆశయంతో చేపట్టిన ఈ పథకం ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, క్రీడాశాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్‌కు దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జి.రవినాయక్, పర్యాటకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ లక్ష్మి, రెవెన్యూ అదనపు కలెక్టర్లు ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్ యాదయ్య, పాల్గొన్నారు.

# బిఎస్పీ ఒంటరి పోటీ

బిసిలకు 60-70 సీట్లు: ఎంపి రాంజీ గౌతమ్

20 మంది అభ్యర్థులతో తొలిజాబితా విడుదల

సిర్పూర్ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ



మీడియాతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాంజి గౌతమ్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 3 ప్రభాత వార్త:** పార్టీపట్ల ప్రజల్లో నమ్మకమనే ప్రజాబలంతో తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నిస్థానాల్లో బహుజన సమాజ్ గెలుపు ఖాయమని బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ధీమా వ్యక్తపరిచారు. మంగళవారం సాయంత్రం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో బిఎస్పీ అధినేత్రి మాయావతి అనుమతితో పార్టీ నేషనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్ డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర నాయకులతో కలిసి 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 20మంది అభ్యర్థుల తొలిజాబితాను ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఆచరణ సాధ్యంకాని అబద్ధపు హామీలతో మోసపూరితమైన మేనిఫెస్టోలను ఎవ్వరూ ≫7

వార్త


విశ్వగమనాన్ని ఎదిరించగల శక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉంది

-అరవింద

# వైద్యానికే దక్కని చికిత్స

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాట్లోకి తెస్తామని పాలకులు గత ఏడున్నర దశాబ్దాలకు పైగా చెబుతున్నా, లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పవచ్చు. ఇన్నేళ్ల తరువాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాట్లో లేవని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులు దాదాపు డెబ్బై శాతానికి పైగా మందుల కొనుగోళ్లకే ఖర్చవుతున్నాయి. మందుల్లో నాసికరం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనపు అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా మందులు నమోదై వుంటే అంతకు రెట్టింపుస్థాయిలో మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత్‌లో నకిలీ, నాసికరంమందుల వ్యాపారం యేటా పదిహేను వేల కోట్ల రూపాయలకు పైగా ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్‌లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. పాలకులు తీసుకుంటున్న చర్యలేవీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. ఈ నకిలీ వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలుకాకపోయినా ఏనాటినుంచో వున్నా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఒకసారి ముంబైలోని ఒక హాస్పిటల్‌లో 'మానిటాల్' అనే మెదడు వ్యాపుకు వాడే మందులో కల్తీజరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. అప్పుడు పెద్దఎత్తున నిరసనలు,ఆందోళనలు పెల్లుబికాయి. ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి నుండి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్యఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తననివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలోని ప్రతిపాదనలను, సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పవచ్చు. ఈ నకిలీ మందుల వల్ల కలిగేదుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీమళ్లీ పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో రోగిఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర భారం పడుతున్నది. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం, ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. పాలకపెద్దలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య విషయంలో సవతితల్లి ప్రేమ చూపెడుతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో వున్నాయి. మాటలు ఎంత గొప్పగా చెబుతున్నా నిధులు కేటాయింపుల విషయంలో మాత్రం న్యాయం చేయలేకపోతున్నది. భారత్‌లో ఆరోగ్యసంరక్షణపై ప్రభుత్వవ్యయం స్థూల దేశీయోత్పత్తిలో(జిడిపి)కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19.1శాతం ప్రజలకు మాత్రమే ఏదో ఒక ఆరోగ్య బీమా సదుపాయం వుందని జాతీయ సర్వే కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఇప్పటికీ ఆ సర్వే చెప్పిన లెక్కల ప్రకారం ప్రజలు తమ వైద్య ఖర్చులను దాదాపు అరవై మూడు శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. అదే జపాన్‌లో 12.75 శాతం, న్యూజిలాండ్‌లో 12.91 శాతం, ఆస్ట్రేలియాలో 17.72 శాతం, అమెరికాలో అయితే కేవలం 10.1 శాతమేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లండన్‌కు చెందిన బ్లూమ్‌బర్గ్ రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సూచి 2019 ప్రకారం కొన్ని ఆగ్నేయాసియా దేశాలు భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. 169 దేశాలలో భారత్ 120వ స్థానంలో ఉండగా శ్రీలంక66, బంగ్లాదేశ్91, నేపాల్ 110స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ వ్యాధుల భారం (గ్లోబుల్ డిసీజ్ బర్డన్) అధ్యయన నివేదికలో వెల్లడించిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతెందుకు, మొన్న కరోనా రక్కసి విజృంభణతరుణంలో భారత్ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా లోపభూయిష్టంగా బలహీనంగా ఉందో బయటపడింది. అవసరం మేరకు మందులు, డాక్టర్ల సంగతి అటుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం కూడా వెలుగుచూసింది.. కనీసం రోగులకు వెంటిలేటర్లు, మాస్కులు లాంటి అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు సకాలంలో వెంటిలేటర్ల సౌకర్యం లేక ప్రాణవాయువు అందకప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. అప్పుడే కాదు నేటికి కూడా దారిద్ర్యదిగువన వున్న కోట్లాది మంది బడుగువర్గాలు కుటుంబాలకు సరైన వైద్యం అందుబాట్లో లేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వచ్చీ రాని వైద్యంతో డాక్టర్లుగా చలామణి అవుతున్న కొందరు తోచిన మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్స ల్లో కొందరి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మరొక పక్క ఊహించనివిధంగా రకరకాల వ్యాధులు విజృంభిస్తు న్నాయి. ప్రస్తుత సీజన్ డెంగ్యూ, చికెన్‌గున్యా, సైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క కేన్సర్, గుండె జబ్బులు, ఉదరకోశవ్యాధు ల్లాంటివి విజృంభణ కొనసాగుతూనే ఉంది. భవిష్యత్‌లో ప్రజారోగ్యంలో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఏర్పడబోతు న్నట్లు వైద్యరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గతానుభవాలతోనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాల్సిన తరుణమిది.

ఆత్మీయులకు దూరంగా ఉండటం మరణంకన్నా బాధాకరం.




విలియం కూపర్

బంగారం వల్లనే సోదరుల మధ్య అసహనం, కుటుంబాలలో వివాదాలు, స్నేహితుల మధ్య వేర్పాట్లు, దేశాల మధ్య యుద్ధాలు కలుగుతాయి.



అబ్రహం లింకన్

## ప్రజావాక్కు



### వికలాంగుల విన్నపం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్లను మంజూరు చేస్తుంది. అందులో 5 శాతం వికలాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి నియోజకవర్గంలో 150గృహలక్ష్మి వికలాంగుల దరఖాస్తుదారులు తప్పకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కుటుంబాలకు సదరం సర్టిఫికెట్ కలిగిన ప్రతి వికలాంగుల కుటుంబాలకు గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలించాలి. నిబంధనలు సవరించి వికలాంగులైన మహిళలతో పాటు పురుషులకు కూడా వికలాంగులకు న్యాయం చేయాలి. వికలాంగులకు సొంత ఇంటి కల నెలవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మనవి.

- డాక్టర్. ఈదునూరి వెంకటేశ్వర్లు

### మార్కెట్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గం ఎన్నికల్లో కొన్ని సంవత్సరాలుగా జాప్యం జరుగుతుంది. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. నిర్వహణ కష్టమవుతుంది. కావున వ్యవసాయ శాఖ ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీలను నియమించాలి. విద్యావంతులకు అవకాశం ఇవ్వాలి.

- రాపాక రవీందర్ జనగాం

### చిత్రపటాలు అందచేయాలి

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు, దేశ నాయకులు, గొప్ప కవులు, శాస్త్రవేత్తల చిత్రపటాలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా సరఫరా చేయాలి. పాఠశాలల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు చిత్రపటాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కొన్ని ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో చిత్రపటాలు పాఠశాలల్లో అందుబాటులో లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గాంధీజీ, అంబేద్కర్, సర్వేపల్లిరాధాకృష్ణన్, శ్రీనివాస రామానుజన్ మొదలైన వారి చిత్రపటాలను ప్రతి తరగతి గదిలో వేలాడదీయాలి. వారి ఫోటోలను విద్యార్థులు ప్రతి రోజు చూస్తూ ఉండడం ద్వారా ఎంతో స్ఫూర్తి పొందు తారు. నేడు పాఠశాలలను అన్ని సౌకర్యాలతో ఎంతో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం దేశ నాయకుల చిత్రపటాలు కూడా అందచేస్తే బాగుంటుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### గణేష మండపాలు తొలగించాలి

రాష్ట్రంలో, గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనం గురువారం పూర్తయింది. నవరాత్రులు పూజలు చేసి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయితే గణనాథుల కోసం వివిధ ఆకృతుల్లో మండపాలను రాష్ట్రంలో, జిహెచ్‌ఎంసిలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వీధి వీధికి, గల్లిగల్లికి పెట్టిన మండపాల తొలగింపు ఇంకా మొదలుపెట్టలేదు. దాంతో ఆయా వీధుల్లో స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వీధుల్లో తిరిగేకార్లు, ద్విచక్ర వాహనదారులు చుట్టూర తిరగాల్సి వస్తోంది. దాంతో దూరభారం పెరుగుతోంది. ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని వాటిని వీలైనంత త్వరలో తొలగిస్తే బాగుంటుంది. అదేవిధంగా విద్యుత్ సరఫరా తీగల తొలిగింపును చేపట్టాలి. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల సాయం తీసుకుని డిస్ కనెక్షన్ చర్యలు చేపట్టాలి.

-తలారి గణేష్ యాదాద్రి జిల్లా

### ప్రకృతిని కాపాడుకుందాం

ఇటీవల లిబియాలో వరదల కారణంగా రెండు డ్యాములు ధ్వంసం కావడంతో వేలాది మంది వరదలో కొట్టుకునిపోయారు. ఇప్పటికీ 20వేల మంది ప్రజల జాడ తెలియడం లేదు. వేకువ జామున 3గంటల సమయంలో ఇండ్లలోకి ఒక్కసారిగా వరద నీరు రావడంతో నిద్రలోనే అనేకులు కొట్టుకునిపోయారు. ఇండ్లలో వరదవల్ల బురదలు వచ్చి చేరుకుంది. దీంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం.మొరాకో దేశంలో భూకంపం వల్ల అనేకులు మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులైయ్యారు. ఇదంతా ప్రకృతిమనపై చూపిస్తున్న వికృతంగా చెప్పవచ్చు. మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అయితే స్వార్థపరులుచెట్లను నరకడం, పరిశ్రమలుపెరగడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడంవల్ల వాతావరణకాలుష్యం పెరుగుతున్నది. దీంతో పంచభూతాలు తమఅదుపుతప్పి, ప్రళయాన్ని సృష్టిస్తున్నాయి.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### ప్రజాసమస్యల్ని పట్టించుకోండి..

తెలుగురాష్ట్రాల్లో రాజకీయాలు రోజుకో కొత్తమలుపులు తిరుగుతున్నాయి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి అరెస్టుతో అక్కడి రాజకీయాలు మరింతగా వేడెక్కాయి. నిత్యం అధికారపార్టీలు, ప్రతిపక్ష్యాలు విమర్శలు, ప్రతివిమర్శలతోనే అమూల్యమైన సమయాన్ని వృథా చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు జరిగాయి. ఇందులో ప్రజల సమస్యలకు గురించి కాకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోనే ఉన్న సమయాన్ని వృథా చేశారు.

- పప్పి, నంద్యాల

# కలవరపెడుతోన్న విద్యార్థుల ఆత్మహత్యలు!

విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి.

నూతలపాటి రవికాంత్

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎదుర్కోవడానికి వారికి సరైన మార్గదర్శకత్వం, సలహాలు కచ్చితంగా అవసరం.భారతదేశంలో 25 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్నవారు మొత్తం జనాభాలో 53.7 శాతం ఉన్నారు. అయితే ఇటీవల చాలా ఆందోళన కలిగించే విషయం దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు. ఈ ఏడాది 2023లో గడిచిన ఏడు నెలల్లో కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు 20 మంది ఆత్మహత్య చేసుకుని మరణించారని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రభుత్వం దృష్టిలో ఇంకా నమోదు కాని మరణాలు ఎన్ని ఉన్నాయో ఆందోళన కలిగిస్తోన్న విషయం. ఎన్.సి.ఆర్.బి., ఎ.డి.ఎస్.ఐ. నివేదిక ప్రకారం భారతదేశంలో 1997 నుండి 2021 వరకు సుమారు 64,114 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీళ్లందరూ 30 సంవత్సరాలలోపు వాళ్లేనని తెలియజేస్తోంది.
కేవలం 2021 సంవత్సరంలోనే దేశంలో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరం. అంటే ప్రతిరోజూ 35 మందికి పైగా మరణించారని అర్థం. ఇందులో ప్రాథమిక స్థాయి 15.8శాతం, మధ్య స్థాయి 19.1శాతం, సెకండరీ స్థాయి 24.0శాతం, హయ్యర్ సెకండరీ స్థాయి 16.2శాతం, డిప్లొమా 1.2శాతం, గ్రాడ్యుయేట్ 4.6శాతం, ప్రొఫెషనల్ 0.3శాతం, నిరక్షరాస్యులు 11.0శాతం, అక్షరాస్యత/నిరక్షరాస్యత ధృవీకరించని వాళ్లు 7.8శాతంగా వున్నారు. ఎక్కువగా మహారాష్ట్రలో(1834), మధ్యప్రదేశ్‌లో(1308), తమిళనాడులో(1246), కర్ణాటకలో(855), ఒడిశా(834) రాష్ట్రాల్లో ప్రాణ నష్టం అధికంగా వున్నది. ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు శృంగార సంబంధాలు, ప్రేమ వైఫల్యాలు, చదువుకు మధ్యలో అంతరాయం, పరీక్షల్లో ఫెయిల్ కావడం. కార్పొరేట్ చదువుఒత్తిడి, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ప్రాణ స్నేహితుల మరణం, సైబర్ బెదిరింపులు, నేరాలు, కుటుంబ సభ్యుల సరైన మద్దతు లేకపోవడం, చెడు స్నేహాలు, డ్రగ్స్, ఆల్కహాల్, ఆర్థిక సమస్యలు వంటివి అనేక కారణాలు వున్నాయి. ఈ విచారకరమైన పరిస్థితులకు దారితీసిన ముఖ్య కారణం వీరికి సరైన సమయంలో 'కౌన్సెలింగ్', 'మార్గదర్శకత్వం' లేకపోవడమే.విద్యార్థులకు వారి దైనందిన జీవితంలో చాలా సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కోవటానికి వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చాలా అవసరం. ఎందుకంటే ఆ సమస్యలని వాళ్లు ఒంటరిగా ఎదుర్కోవడం కొన్ని సార్లు కష్టం. అందుకే సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ తప్పనిసరిగా మొదట వారి కుటుంబాల నుండి ప్రారంభమవ్వాలి. అంతేకాకుండా కుటుంబ(పిల్లల) ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషించాలి. వారిని ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించడానికి వారికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఆ కుటుంబం విద్యార్థులకు అందించాలి. కానీ ఈ ఆధునిక జీవితం(హైటెక్ టెక్నాలజీ) సృష్టించిన ఒత్తిడి కారణంగా విద్యార్థులకు వారి కుటుంబాల నుండి కౌన్సెలింగ్ పొందడం చాలా కష్టంగా ఉన్నది. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు కూడా వారి సామాజిక, కుటుంబ బంధంపై ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఒక విధంగా చూస్తే విద్యార్థుల ఆత్మహత్యలకు వాళ్ల కుటుంబమే ప్రధాన కారణమని తెలుస్తుంది. అటువంటి సందర్భాలలో మంచి స్నేహితులు, విద్యాసంస్థలు తప్పనిసరిగా ఆ ఖాళీని పూరించాలి. విద్యార్థులకు అవసరమైన మానసిక సహాయం అందించాలి. విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి. అన్నిటికన్నా కుటుంబసభ్యుల పర్యవేక్షణ అన్ని విషయాలలో శ్రద్ధ వహించాలి. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టవచ్చు. ఈ ఆత్మహత్యల నివారణకు అన్ని పాఠశాలలు/సంస్థలు వారి విద్యార్థుల మానసిక ఆరోగ్య సవాళ్ల గురించి ప్రతిరోజు వాళ్లకి ఒక పీరియడ్ 30 నిమిషాలు మానసిక ఆరోగ్య సలహాదారునితో విద్యార్థుల మానసిక క్షేమాన్ని బలపరచటానికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. 45 నిమిషాలు క్రీడలకు ప్రోత్సహించాలి. కానీ చాలా పాఠశాలల్లో/సంస్థలలో ఎలాంటి కౌన్సెలింగ్ సర్వీస్, క్రీడలకు అవకాశం లేదు. కనీసం మానసిక ఆరోగ్య నిపుణులు పని చేసే సంస్థలతోనైనా దేశంలోని ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించి, తద్వారా వారు తమ విద్యార్థులకు సలహాదారులుగా పని చేసేలా అయినా చేయాలి. ఈ విధానం ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయించవచ్చు. కానీ ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో ఉన్నారు. మరలా మానసిక ఆరోగ్య సలహాదారులుగా వ్యవహరించడం వల్ల వారికి అదనపు ఒత్తిడి చాలా ఎక్కువ కావచ్చు. కానీ ఇలాంటి ఆచరణల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని నింపవచ్చు. ఈ విచారకరమైన పరిస్థితి మారాలని, ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2003వ సంవత్సరంలో ఐ.ఎ.ఎస్.పి.(ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్) ఏర్పాటు చేసి ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న, అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆయా ప్రభుత్వాలతో, ప్రజలతో కలిసి ఆత్మహత్యల నివారణకు అవగాహన కల్పిస్తూ ఆత్మహత్యకు ప్రత్యామ్నాయం వున్నదని ఆత్మవిశ్వాసం అనే వెలుగును నింపడమే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. అంతేకాకుండా భారతప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మునుపెన్నడూ లేని విధంగా మెంటల్ హెల్త్ చట్టాన్ని 2017న పొందుపరిచి తద్వారా మానసికంగా బాధపడుతున్న వారికి మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు దోహదపడుతున్నారు. అంతేకాకుండా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా ఆందోళన,ఒత్తిడి, నిరాశ,ఆత్మహత్య ఆలోచనలు తదితర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అండగా 'కిరణ్' అనే 24/7 పని చేసే హెల్ప్ లైన్ నంబర్ 1800-599-0019ను పొందుపరిచి అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో ఆత్మనిర్భర్ అభియాన్‌కింద 'మనోదర్పణ్' ప్రారంభించారు. దీని లక్ష్యం కోవిడ్ పరిణామాల తరువాత విద్యార్థులలో, కుటుంబసభ్యులలో, ఉపాధ్యాయులలో వారి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మానసిక, సామాజిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇంతేకాకుండా నవంబరు 21, 2022న జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం (ఎస్.ఎస్.పి.ఎస్) ప్రకటించింది. ఈ పాలసీ దేశంలోనే మొట్టమొదటిసారిగా భారత ప్రజలు ఆత్మహత్య చేసుకోకుండా నిరోధించేందుకు దోహదపడుతుంది. దీనిలక్ష్యం 2020తో పోలిస్తే 2030 నాటికి ఆత్మహత్యల మరణాలను 10 శాతం తగ్గించడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల, యువత భారాన్ని తగ్గించడానికి వారి సమస్యలను వారి కుటుంబ సభ్యులు శ్రద్ధగా విని సమిష్టిగా ఆలోచించడం ద్వారా వారి ఆందోళనలను, సమస్యలను పరిష్కరించవచ్చు. ఇకపై ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి వారికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వవచ్చు. విద్యార్థులకి, ఉపాధ్యాయులు మానసిక శిక్షణ ఇవ్వడం, విద్యాసంస్థలకు కౌన్సెలర్లు లేదా సామాజిక కార్యకర్తలను నియమించడం, ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ జాతీయ పాలసీలు ఉపయోగించుకోవడం, ఆత్మహత్యలను పరిష్కరించే విస్తృత కార్యక్రమాలను రూపొందించడం వలన ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చు.

# ప్రమాదంలో పడుతున్న 'జంతుహక్కులు'

రామ కిష్టయ్య సంగన భట్ల


వాస్తవానికి మనిషికంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాతపుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు దినోత్సవం' ముఖ్యోద్దేశం. యేటా అక్టోబర్ 4న ఈ జంతు దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్స ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ప్రతీ యేటా అన్ని దేశాలు దీన్ని ప్రపంచ జంతు దినోత్సవంగా జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వన్యప్రాణుల జిమ్మెర్మాన్ ప్రారంభించాడు. ఆయన మొదటి ప్రపంచ జంతు దినోత్సవాన్ని 24మార్చి 1925న జర్మనీలోని బెర్లిన్‌లోని స్పోర్ట్ ప్యాలెస్‌లో నిర్వహించాడు. దీనికి 5,000మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. అనంతరం ఇది 1929లో అక్టోబరు4కు మార్చబడింది. ప్రారంభంలో అతను జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ మరియు చెకోస్లోవేకియాలో మాత్రమే పాటించారు. చివరగా, మే 1931లో ఫ్లోరెన్స్ ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ యానిమల్ ప్రొటెక్షన్ కాంగ్రెస్ సమావేశంలో, అక్టోబర్4 ప్రపంచ జంతు దినోత్సవాన్ని సార్వత్రికం చేయాలన్న ఆయన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానంగా ఆమోదించారు. హీన్రిచ్ జిమ్మెర్మాన్ చేసిన కార్యక్రమాల, ప్రచారం కారణంగా 1931, మే నెలలో ఇటలీలోని ఫ్లోరెన్స్ జరిగిన అంతర్జాతీయ జంతు రక్షణ సదస్సులో అక్టోబరు 4ను అంతర్జాతీయ జంతు దినోత్సవంగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ప్రపంచ జంతు దినోత్సవం 2003 నుండి యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నేచర్ వాచ్ ఫౌండేషన్ నేతృత్వంలోని మరియు స్పాన్సర్ చేసిన జంతు సంరక్షణ ఉద్యమాన్ని ఏకం చేసి ప్రపంచ కార్యక్రమంగా పెరుగుతోంది. జాతీయత, మతం, విశ్వాసం లేదా రాజకీయ భావజాలంతో సంబంధం లేకుండా అనేక దేశాలలో విస్తృతంగా అంగీకరించబడింది మరియు వివిధ రకాలుగా జరుపుకుంటారు. దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచా



నేడు ప్రపంచ జంతు దినోత్సవం

రంతో పాటుగా జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటిసారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.
ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈచట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులుండగా, వాటిలో 2226 మనదేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతానికిపైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74పులులు మరణించినట్టులెక్కలు చెబుతున్నాయి. 2006పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటుచేశారు. మనదేశంలో పశ్చిమకనుమలు, నల్లమలకొండలు, శేషాచలంకొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి.

# వసుధైక కుటుంబం అంటే గ్లోబలైజేషనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచీకరణ అనగా ఒకే భూమి ఒకే కుటుంబము ఒకే భవిష్యత్తు విజన్‌తో జి20 వేదికగా ఉండడాన్ని మన ప్రధాని మోడీ సగర్వంగా సంతోషపడ్డారన్నారు. అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారు. సదస్సు నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపు 900కోట్లు కాగా చేసిన ఖర్చు మాత్రం నాలుగు వేల కోట్లకుపైగా ఉంది. జి20 దేశాలలో మన దేశం విద్య వైద్య ఆరోగ్యం ఉపాధి రీత్యా 18వది. వాక్ ఫ్రీ ఫౌండేషన్ ప్రకారం జి20 దేశాలలో 27 మిలియన్ల ఆధునిక పేదరికాన్ని అనుభవిం చుచుండగా, అందులో భారతీయులు 11 మిలియన్ల మంది. మన దేశంలో 530 మిలియన్ కార్మికులు ఉండగా అందులో 430 మిలియన్‌ల మంది అసంఘటిత రంగంలో వివిధ రకాల దోపిడీకి గురవుతున్నారు. విదేశాలలో వలస కార్మికులుగా మన వారు 18 మిలియన్‌ల మంది ఉన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరలు పెరుగుదల పొదుపు సగానికి పడిపోయి కొనుగోలు శక్తి తగ్గి అశేష ప్రజానీకం పేదరికంతో అల్లాడుతుంటే, పాలకులు మాత్రం బ్రిటన్‌ను మించి 5వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషపడిపోతున్నారు. బ్రిటన్ తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మన దేశం తలసరి ఆదాయం కేవలం 2500 డాలర్లు మాత్రమే. ఈ నేపథ్యాన్ని మరచి వసుదైన కుటుంబమని ప్రపంచమంతా ఒకటేనని పాలకులు ప్రపంచీకరణ వైపు పరుగులెత్తడం చూస్తుంటే ఆనాడు కాంగ్రెస్ వాళ్లు కూడా ఇదే విధంగా ఎల్‌పిజి విధానాన్ని ఇదే విధంగా 1991లో ప్రవేశపెట్టినారు. ఎల్‌పిజి అనగా లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్. 1991లో భారత్ ప్రణాళికబద్ధమైన పారిశ్రామిక విధానాన్ని వదిలిపెట్టి ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలన్నీ ఒకటేనని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒకటే కావున మన దేశానికంటూ ఒక రకమైన పారిశ్రామిక విధానం ఏంటి అని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేశారు. అదే సమయంలో అటు అమెరికాలోగానీ, ఇటు చైనాలో గానీ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని విలాసవంతమైన రాయితీలు సౌకర్యాలతో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తుండడం మన పాలకులు ఆనాడు గమనించలేకపోయారు. 1980లో ఆర్థికవ్యవస్థల రీత్యా చైనా,ఇండియా ఒకేస్థాయిలో ఉండేవి. నేడు మన దేశ ఆర్థికవ్యవస్థ కన్నా చైనా ఆర్థికవ్యవస్థ 5 రెట్లు ఎక్కువగా ఉన్నది. దీనికి కారణం వారు పారిశ్రామికీకరణను ప్రభుత్వ రంగం ద్వారా ప్రోత్సహించడం. అందుకే నేడు చైనా పపంచ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా ఉన్నది. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా 1948లో పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ పారిశ్రామికవేత్తగా, అధికారిగా నిరంతరం పారిశ్రామికవృద్ధి సాధించేందుకు ఉద్యోగ కల్పన చేసేందుకు మానవవనరులను సక్రమంగా వినియోగించుకొనుటకు మన దేశం ప్రపంచ మార్కెట్లో పెద్ద భాగస్వామిగా ఉండేందుకు పారిశ్రామికీకరణ జరగాలని 1948లో తీర్మానం ఉద్దేశం. 1951-61 మధ్యకాలంలో ఐదు ఐఐటిలను స్థాపించగా అవి వెనువెంటనే ప్రపంచస్థాయిలో ఉన్నతవిద్య ప్రమాణాలతో మేటిగా నిలిచాయి. 1961లో రెండు ఐఐఎం స్థాపించారు. 1951-61 మధ్యకాలంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి వాటి ద్వారా స్టీల్ ఫెర్టిలైజర్స్ మిషన్ టూల్స్, ఎలక్ట్రిక్ టూల్స్, డ్రగ్స్, పెట్రో కెమికల్స్ మొదలగు ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోగలిగాము. ఫలితంగా ప్రైవేట్ రంగం కూడా ఫార్మా క్రిటికల్స్ ఐటి రంగాన్ని అభివృద్ధిపరిచాయి. అలా అలా ఎదిగిన భారత్ వ్యవ సాయ రంగంలో గానీ, పారిశ్రామిక రంగంలో గానీ ఐటి రంగంలో గానీ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో తన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. 2014లో కేంద్ర ప్రభుత్వం స్వదేశీ పారిశ్రామికీకరణ జరగాలని, మాస్ ఉత్పత్తులు జరగాలని, ఉద్యోగకల్పన జరగాలని, నెలకు ఒక మిలియన్ యువతకు ఉద్యోగాలు కల్పించాలని స్వదేశంలోనే వస్తు ఉత్పత్తి జరగాలని పిలుపునివ్వడం జరిగింది. దేశం స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్యోగాలు కల్పించాలన్న జాతీయ ఆదాయాన్ని పెంచాలని దేశం పారిశ్రామికీకరణ త్వరితగతిగా జరగాలి. యువత ఎక్కువగా పారిశ్రామిక రంగంలో గానీ, సేవల రంగంలో గానీ పని చేయాలని కోరుకుంటున్నారు. అయితే మన యువతకు పరిశ్రమల సేవారంగాలతో జీవనోపాధి దొరక్క వ్యవసాయరంగంలోనే బతకవలసి వస్తున్నది దీనికి ప్రధాన కారణం. పారిశ్రామికీకరణ లేక ఉన్న పరిశ్రమలు కూడా ప్రైవేటుపరం చేయడం దేశంలో పెట్టుబడులు పెంచేందుకు ప్రభుత్వ మౌలికపరమైన రోడ్లు, రైల్వేలు, ఆయిల్ అండ్ గ్యాస్ శక్తి, టెలికం స్టేడియంలో తదితర వాటిని బాడుగకు విచ్చేయాలని ప్రభుత్వ పెద్దలు 1991 నుంచి ఆలోచిస్తున్నారు. వీటిని నిరర్థక ఆస్తులనే ముద్రవేసి ఈ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశాభివృద్ధికి తోడ్పడే అవస్థాపక సౌకర్యాలు అమ్మేయడం, లీజుకి ఇవ్వడం ప్రైవేట్ పరం చేయడం నేరం కాదా? ఇలాచేస్తే వచ్చే ఆదాయంతో ఆర్థిక వ్యవస్థను పునర్జీవనం చేయించడం అవుతుంది. అలాకాకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. నేడు మరల ప్రపంచ సంపద కేంద్రీకృతం అయ్యేవిధంగా వరుధైవ కుటుంబమని ప్రపంచీకరణని ప్రపంచ నాయకులు జి20 సదస్సులో తీర్మానాలు చేస్తున్నారు.

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఢిల్లీలోని 'న్యూస్‌క్లిక్' జర్నలిస్టుల ఇళ్లలో తనిఖీలు



## చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయని ఆరోపణలు

## సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ రాజధాని ఢిల్లీలో పలువురు జర్నలిస్టుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు తనిఖీలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా పోర్టల్ 'న్యూస్ క్లిక్'కు సంబంధించిన జర్నలిస్టులు, ఉద్యోగుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగం సోదాలు చేపట్టింది. ఏకకాలంలో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లోని 100 చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహిస్తోంది. న్యూస్‌క్లిక్ సంస్థకు చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుపుతోంది.
ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు జప్తు కాగా, ఈ తనిఖీల్లో జర్నలిస్టులు, ఉద్యోగులకు సంబంధించిన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లుసహా ఎలక్ట్రానిక్స్ సాక్ష్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అందించిన సమాచారం ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థసహా కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్‌లోని స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకవచ్చి విచారిస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ దీనికి సంబంధించి ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.
**భారీగా విదేశీ నిధులు:** ఇక న్యూస్‌క్లిక్ సంస్థ మూడేళ్ల స్వల్ప వ్యవధిలోనే రూ. 38.05 కోట్ల విదేశీ నిధులను మోసగించినట్లు ఇడి దర్యాప్తులో వెల్లడించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) ద్వారా రూ. 9.59 కోట్లు, సేవల ఎగుమతి ద్వారా రూ. 28.46 కోట్లు విదేశీ రెమిటెన్స్ వచ్చినట్లు గుర్తించినట్లు తేటతెల్లమైంది. అలా వచ్చిన నిధులను గౌతమ్ నవ్లాఖా, హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ సహా పలువురు వివాదాస్పద జర్నలిస్టులకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సొమ్మును దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు ఇడి ఆరోపించింది.
**సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు:** న్యూస్‌క్లిక్‌కు సంబంధించి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలోనూ ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. సిపిఎం ఉద్యోగి శ్రీనారాయణ్ ఇంటిపై కూడా తనిఖీలు చేపట్టింది. కాగా, నారాయణ్ కొడుకు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడు. అయితే సిపిఎం అధికార నివాసాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేరిట కేటాయించారు. తన నివాసంలో జరిగిన దాడులపై ఏచూరి స్పందించారు.
**మీడియా నోరు నొక్కేందుకే:** పోలీసులు తన నివాసానికి వచ్చారని, అక్కడ తనతోపాటు నివసిస్తున్న సహచరుడి కుమారుడు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. అతడిని విచారించేందుకు పోలీసులు వచ్చినట్లు చెప్పారు. అతని ల్యాప్‌టాప్, ఫోన్‌ను తీసుకున్నారని అయితే పోలీసులు ఏ కేసులో ఈ దర్యాప్తు చేస్తున్నారో తకు తెలియదని ఏచూరి పేర్కొన్నారు. ఒకవేళ ఇది మీడియా నోరు నొక్కేందుకు జరుగుతున్న ప్రయత్నమైతే..దీని వెనకున్న కారణాన్ని దేశమంతా తెలుసుకోవాలని ఆయన అన్నారు.
**తప్పు చేస్తే దర్యాప్తు చేస్తారు : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్:** ఢిల్లీ పోలీసుల సోదాలపైన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. దీనిని సమర్థించాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే దర్యాప్తు సంస్థలు నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం విచారించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మరోవైపు న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టులు, ఉద్యోగుల నివాసాలపై దాడులు చేపట్టడంపై ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
**చైనా నుంచి నిధులు:** న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నట్లుగా ఇటీవల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఈ మీడియా సంస్థకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపింది. ఈ క్రమంలో న్యూస్‌క్లిక్ సంస్థకు చెందిన కొంతమంది ఉద్యోగులు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు అనుమానిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాల విచారణ చట్టం (ఉపా) కింద సదరు సంస్థపై ఆగస్టు 17న కేసు నమోదైంది. దీని ఆధారంగానే పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.
కాగా, చైనా అనుకూల ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి అమెరికన్ బిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి నిధులను పొందిన గ్లోబల్ నెట్‌వర్క్‌లో ఈ సంస్థ కూడా భాగమని న్యూయార్క్ టైమ్స్ గతంలో పేర్కొంది. ఈ ఆరోపణలు న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పరిశోధనలు, చర్యలకు మరింత ఊతమిచ్చాయి.


# హిందువులను విభజించేందుకే కాంగ్రెస్ కులగణన జపం

## ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు



**చత్తీస్‌గఢ్, అక్టోబరు 3:** ఎక్కువ మంది జనాభా ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలని, దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. హిందువులను విభజించడం ద్వారా దేశాన్ని ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తప్పుపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్త పలవి అందుకుందన్నారు. జనాభాల్లో ఎక్కువ శాతం ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలంటూ కాంగ్రెస్ నేతలు కొత్త ట్యూన్ అందుకున్నారు. దేశంలో పేదల జనాభానే ఎక్కువని నేను చెప్పదలచుకున్నాను. దేశంలో ఎక్కువ జనాభా ఎవరైనా ఉన్నారంటే వాళ్లు పేదలే. వాళ్ల సంక్షేమమే నా లక్ష్యం అని మోడీ అన్నారు. దేశ వనరుల్లో తొలి హక్కు మైనారిటీలకేనని, అందులో ముస్లింలకే తొలి రైట్ అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికగానే హక్కులు, వాటాలు అంటోందని ఆయన తెలిపారు. ఆ ప్రకారం మైనారిటీల హక్కులను ఊడలాక్కోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందా? జనాభా ఆధారంగానే హక్కులు నిర్ణయించాల్సి వస్తే అన్ని హక్కుల కోసం అత్యధిక జనాభా కలిగిన హిందువులు ముందుకొస్తారా? అని మోడీ ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీని కాంగ్రెస్ వ్యక్తులు నడపడంలేదని, సీనియర్ నేతలు మిన్నకుంటున్నారని, ఇదేమిటలని ప్రశ్నించడంలేదని, కనీసం మాట్లాడే ధైర్యం కూడా చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ బాట పట్టిందని విమర్శించారు.

# రామసేతు వద్ద గోడ నిర్మించాలని పిల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించడంతోపాటు ఆ ప్రాంతంలో గోడ నిర్మించాలని కోరుతూ సుప్రీం కోర్టులో సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. తాజాగా దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. ఇవి కేవలం పాలనాపరమైన అంశాలని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. రామసేతు ప్రాంతంలో గోడ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ హిందూ పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు అశోక్ పాండే సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇప్పటికే బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందని గుర్తుచేసిన ఆయన ఆ పిటిషన్‌తో దీన్ని కూడా జతచేయాలని కోరారు. తాజా పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు దులియా ధర్మాసనం పరిశీలించింది. గోడ నిర్మించాలని కోర్టు ఎలా ఆదేశిస్తుంది. ఇది పాలనాపరమైన వ్యవహారం. దీన్ని మేమెందుకు చూడాలి అని పేర్కొంది. అంతేకాకుండా జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని దాఖలైన పిల్‌తో దీన్ని జతచేయాలని పిటిషనర్ కోరినప్పటికీ, అందుకు కూడా సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నామా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్‌లో ఆక్షేపించారు. గతేడాది నవంబరులో దీన్ని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ జేబీ పార్థీవాలాల ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇక అడమ్స్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ రామసేతుకు సంబంధించి అనేక అంశాలపై చాలా కాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# షార్ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

## - ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ప్రారంభోత్సవం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) శాస్త్రవేత్తల ఆధ్వర్యాన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీహరికోటతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మొబైల్ వాహనంలో అంతరిక్ష ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలు మొదలు కానున్నాయి. గురువారం కూడా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం శ్రీహరికోటలో వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం వివిధ ప్రాంతాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా షార్‌లో ఎక్కువమంది వస్తారని అంచనా వేస్తున్నారు. అనంతరం తిరుపతి జిల్లా చింతవరంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరపనున్నారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజులు హైస్కూలులో, సూళ్లూరుపేటలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో, డిఓఎస్ కాలనీలో, వరదయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద కూడా పలు స్పేస్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 9న మళ్లీ శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష పరిశోధన ప్రదేశాలను పాఠశాల విద్యార్థులు నేరుగా చూసే సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నెల 10న షార్‌లోని ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్ ప్రయోగం విద్యార్థుల సమక్షంలో జరపనున్నారు. 500 మంది హైస్కూలు విద్యార్థులకు తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ నెల 10న ముగింపు ఉత్సవాలు, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కూడా షార్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఈ బహుమతులు అందజేస్తారు. ఈ సారి అంతరిక్షంలో భారత కీర్తిపతాకను చంద్రయాన్-3 రెపరెపలాడించిన కారణంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది.



# దేశంలో కరోనా తాజా కేసులు -42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా, 80,22,933మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది. అందులో 68,35,249మంది కోలుకున్నారు. 72,043 మరణించారు.

# నేటి నుంచి దసరా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రానున్న దసరా, దీపావళి, ఛార్ పండుగల సీజన్‌ను పురస్కరించుకుని, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 04 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాగ్జువల్‌కు నెంబర్ 07007 తొలి సర్వీసు బయల్దేరుతుండగా, ఈ నెల 06 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి శుక్రవారం రాగ్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు నెం.07008 ఎక్స్‌ప్రెస్ బయల్దేరుతుంది. అలాగే ఈనెల 04 నుంచి, నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం ఖాజీ పేట నుంచి దాదర్‌కు బయల్దేరే నెంబర్ 07195 ఎక్స్ ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేట బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాగ్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి మంగళవారం రాగ్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాథాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం మామనాథాపురంకు బయల్దేరే నెం.07696 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీకు బయల్దేరే నెంబర్ 07637 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెం.07192 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం ఈ రోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# 14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**వాషింగ్టన్, అక్టోబరు 3:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికా నిర్మించి ఆవిష్కరణకు సిద్ధం చేశారు. ఆయన సిద్ధాంతాలు ప్రతిబింబించేలా 19 అడుగుల విగ్రహాన్ని రూపొందించారు. మేరీల్యాండ్‌లోని అకోకీక్ నగరంలో 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భాగంగా ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం అంబేద్కర్ బోధనలు, సిద్ధాంతాలను వ్యాప్తి చేసే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటుచేశారు. అంతేకాకుండా సమానత్వం, మానవ హక్కులకు చిహ్నంగా దీన్ని చూస్తున్నట్లు ఎఐసి వివరించింది. స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీగా నామకరణం చేసిన ఈ విగ్రహాన్ని అక్టోబరు 14న ఆవిష్కరించనున్నారు.
ఈ కార్యక్రమానికి అమెరికాతో పాటు ప్రపంచ ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఎఐసి తెలిపింది. ప్రముఖ విగ్రహ రూపశిల్పి రామ్ సుతార్ రూపొందించారు. గతంలో ఆయన గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహాన్ని కూడా డిజైన్ చేశారు.



సిద్దిపేట - సికిందరాబాద్ మార్గంలో మంగళవారం రైలు సర్వీసును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన దృశ్యం

# ప్రభుత్వం సిఐడిని బెదిరించి చంద్రబాబు అరెస్టుతో పగ, ప్రతీకారం చూపిస్తోంది

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్టు చేయించి ఆయనపై తనకున్న పగ, ప్రతీకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయను జగన్‌రెడ్డి చూపించుకున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. వైకాపా సోషల్ మీడియాలో యువతీ యువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించిన ఆడియో ఒకటి ప్రచారంలోకి వచ్చిందని అందంతా అభూత కల్పనే అని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో రామయ్యమీడియాతోఈ విషయాలను ప్రస్తావించారు.. గత 25 రోజులుగా తమ అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.. తెదేపా అధినేత తప్పుచేశారు అనటానికి ఈ ప్రభుత్వం వద్దగానీ, సిఐడి వద్దగానీ ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని, అయినా కూడా ఆయన తప్పుచేశారని ప్రజల్ని నమ్మించటానికి జగన్‌రెడ్డి అనుచులు, ముఖ్యంగా ఆయన పార్టీకి చెందిన సజ్జల భార్గవరెడ్డి నేతృత్వంలో పనిచేసే వైకాపా సోషల్‌మీడియా ,ఐప్యాక్ సహకారంతోతప్పుడు సాక్ష్యాలు సృష్టికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సోషల్‌మీడియాలో యువతీయువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించి అందులో సదరు యువతీ, యువకుల మాట్లాడుకుంటున్నట్టు చిత్రీకరించిన వైకాపా సోషల్‌మీడియా చంద్రబాబు తప్పుచేశాడు.. అనేలా వారి సంభాషణలను తయారు చేసిందన్నారు. యువతకు చంద్రబాబు అన్యాయం చేశారన్నట్టు, వైకాపా సోషల్‌మీడియానే అభూతకల్పనలతో ఒక ఆడియోను సృష్టించి సోషల్ మీడియాలో దాన్ని నిస్సిగ్గుగా వైరల్ చేస్తున్నారని అన్నారు. అవతలివారిని ఇబ్బంది పెట్టటమే తమ లక్ష్యమన్నట్టుగా సైబర్ నేరానికి పాల్పడి, మరీ జగన్‌రెడ్డి , ఆయన పార్టీకి చెందిన సోషల్‌మీడియా ఆయన పరివారం పథకం ప్రకారం ఒక విషప్రచారాన్ని జనంలోకి చొప్పించే యత్నం చేస్తున్నారన్నారు.. నిరుద్యోగుల్లాగా ఇద్దరిని నియమించి, వారు మాట్లాడుకున్నట్టుగా సంభాషణలను రికార్డుచేసి, చంద్రబాబు రూ.371 కోట్లు కొట్టేసినట్టు. యువతలో ఒక అభద్రతా భావం సృష్టించటం ఎంత దుర్మార్గం అని నిలదీశారు.. వైకాపా సోషల్‌మీడియా నిర్వాహకుడు భార్గవరెడ్డి పాల్పడిన ఈ చర్య రెండు పార్టీల మధ్య వైషమ్యాలు రాజేయటం కాదా? అని అనాననరు. రెండు వర్గాలు, రెండుల కులాల మధ్య విద్వేషాలు పెంచటం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పుచేసే వ్యక్తి కాదని, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేపడుతున్న సంగతి తెలిసిందే అన్నారు.



# కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు

## విద్యాసంస్థలు మూసివేత, అలర్ట్ జారీ చేసిన ఐఎండి

**తిరువనంతపురం, అక్టోబరు 3:** రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను మూసివేసింది. కొట్టాయం, వైకోమ్, చంగనస్సేరి, అలప్పుజాలోని చేర్యాల, చెంగన్నూర్‌సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో వరదల కారణంగా 17 సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో సుమారు 246 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయంజిల్లాల్లో ఈ రోజు ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనావేసింది. ఈ మేరకు నాలుగుజిల్లాలకు అలర్ట్ ప్రకటించింది. తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా హై రేంజ్‌లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కోరింది.



# ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

**న్యూఢిల్లీ, అక్టోబరు3:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ భూకంపం వణికించింది. మంగళవారం మధ్యాహ్నం దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ సహా పంజాబ్, యూపి, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. పొరుగున ఉన్న నేపాల్‌లో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో దాదాపు నిమిషం పాటు భూమి కంపించింది. భూ ప్రకంపనల ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల్లో నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.



# సనాతన ధర్మం ఒక్కటే మతం

## మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలే.. యోగి ఆదిత్యనాథ్

**లక్నో, అక్టోబరు 3:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో సనాతన ధర్మం అంశంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో సనాతన ధర్మంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం ఒక్కటే మతమని, మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలేనని అన్నారు. గోరఖ్‌నాథ్ ఆలయంలో ఏడు రోజుల పాటు జరిగిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞానయాగం ముగింపు కార్యక్రంలో యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం ఒక్కటే మతం, మిగిలివన్నీ వర్గాలు,పూజా విధానాలు, సనాతన ధర్మం మానవత్వం అనే మతం. దానిపై దాడి చేస్తే ప్రపంచవ్యాప్తంగా మానవాళికి సంక్షోభం అని వ్యాఖ్యానించారు.

# భూమివైపు గంటకు 30వేల కి.మీ. వేగంతో దూసుకొస్తున్న భారీ గ్రహశకలం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతరిక్షంలో లక్ష్యం లేకుండా విశాలమైన భారీ గ్రహశకలం తిరుగుతున్నది. దీనికి స్థిరమైన మార్గం, గమ్యం లేదని, గురుత్వాకర్షణ శక్తి కారణంగా కాస్మిక్ నోమాడ్ పలుమార్లు ఇతర అంతరిక్ష వస్తువులు, గ్రహాలకు సమీపంగా వస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే అంతరిక్ష పరి శోధనా సంస్థ ఆస్టరాయిడ్ లపై నిఘా ఉంచేందు కు ప్రోగ్రా మ్‌ను అభివృద్ధి చేసింది. తద్వారా మనగ్రహం విపత్తు నుంచి సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. నాసా భూమికి అతి సమీపంలోకి వెళ్లే గ్రహశకలాలను జాబితా చేస్తూ ప్రత్యేక పేజీని సైతం రూపొందించింది. ఆ జాబితాలో ఆస్టరాయిడ్ 2023 ఎస్ఎన్6 భూమివైపుగా వస్తున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. విమానం పరిమాణం ఉన్న ఖగోళ రాయి ఈ నెల 4న 4.8 మిలియన్ కిలోమీటర్ల దూరంలో భూమిని దాటుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ గ్రహశకలం గంటకు 30,564 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని నాటా డేటా పేర్కొంది. అయితే ఈ గ్రహశకలం కారణంగా భూమికి ఎలాంటి ప్రమాదం లేదని సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ పేర్కొంది. ఆస్టరాయిడ్ భూమికి సమీపంలో ఉన్న అపోలో గ్రహశకలాలకు చెందింది. 1862లో అపోలో గ్రహశకలాల సమూహాన్ని జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త కార్ల్ రీన్‌ముత్ 1930లో కనుగొన్నారు. సౌరవ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రహశకలాలు తిరుగుతుంటాయి.



# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన

## మోడీ ఇచ్చిన మాట నిలబెట్టుకోడు

### పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాహుల్ అధికారంలోకి రాగానే భారత దేశంలో కులగణ చేస్తామని పిసిసి మాజి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కులగణన తో ఒక అడుగు ముందుకు వేయడం హర్షణీయమని ఆయనకు కంగ్రాట్స్ అని అన్నారు. నితీష్ కులగణతో దేశం ప్రభావితమైందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద మోడీ పసుపుబోర్డు ప్రకటించడం కొత్త హామి కాదని ఆయన ఏ మాట ఇచ్చిన నిల బెట్టుకోడని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఎద్దేవా చేశారు. రాజకీయపార్టీలను ఏకంచేసి నరేంద్రమోడీ ప్రభుత్వంను గద్దెదించాలని ఆయన అన్నారు. బిసి గర్జన షాద్‌నగర్‌లో నిర్వహిస్తామని ఐతే స్క్రీనింగ్ కమిటీ సమావేశాల తేదిల బట్టి నిర్ణయిస్తామని తెలిపారు. బిసి గర్జన ద్వారా బిసి పాలసీ నిర్ధారిస్తామని అన్నారు.



మహాధర్నాలో అభివాదం చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాం, మల్లు రవి, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, జాజుల శ్రీనివాసగౌడ్ తదితరులు

# 1969 తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమానికి ఆజ్యం పోసిన 1969 తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారుల డిమాడ్ల సాధనకై 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆనాటి 1969 తెలంగాణ ఉద్యమం కీలకమైనదని, అటువంటి ఉద్యమకారులకు మన తెలంగాణ రాష్ట్రంలో సరియైన గుర్తింపు లేకపోవటం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు చేసే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉద్యమనాయకులు స్వరాష్ట్రంలో సైతం పోరాడాల్సి రావటం ప్రభుత్వానికే సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులలో 80శాతం కాంట్రాక్టులు ఆంధ్రావాళ్లకే ఇస్తున్నారని, పోరాటం ఒకరిది, ఫలితం మరొకరిదా అని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యధోరణి వీడాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 1969 ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించి, ప్రభుత్వ ఐడి కార్డులు ఇవ్వాలని, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, ఉచిత బస్‌పాస్ సౌకర్యం, గృహవసతి కల్పించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

### వర్గీకరణ కోసం రాజ్యాంగబద్ధ సంస్థలపై

# ఒత్తిడి తేవడం సరికాదు

### కేంద్రమంత్రులపై మాలమహానాడు అధ్యక్షుడు ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రమంత్రులు రాజ్యాంగబద్ధ సంస్థలపై ఒత్తిడి తేవడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా తెలిపిందని కానీ కేంద్రమంత్రి ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కేంద్ర సామాజిక సాధికారత సహాయ మంత్రులు నారాయణ స్వామిలు ఓవర్గం ఓటుబ్యాంకు కోసం రాజ్యాంగబద్ధ సంస్థలైన సుప్రీంకోర్టు, ఎస్సీ కమిషన్‌పై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. వీరిని వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు కనుక బిజెపి పూనుకుంటే కర్ణాటక తరహాలో దేశవ్యాప్తంగా మూల్యం చెల్లించక తప్పదనని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మన్నె శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు రాజేష్, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిని పాతరపెట్టాలి

- పనిచేసే కెసిఆర్‌ను కడుపులో పెట్టుకోవాలి
- రూ.530 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు



మాత, శిశు ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

**గజ్వేల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిజెపి పార్టీలను పాతాళంలోకి పాతిపెట్టాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు. మంగళవారం గజ్వేల్‌లో సుడిగాలి పర్యటన నిర్వహించి రూ.530 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాతా శిశు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను ప్రారంభించి అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో రూ.530 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రూ.300 కోట్లతో నిర్మించుకున్న ఔటర్ రింగ్‌రోడ్డు, రూ.150 కోట్లతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రూ.36 కోట్లతో వంద పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు నడుస్తున్నాయని, ప్రభుత్వాసుపత్రుల్లో మహిళలకు 80 ప్రసవాలు జరగడం అభినందనీయమని అన్నారు. కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమన్నారు. పనిచేసే కెసిఆర్‌ను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటే కెసిఆర్ మన గౌరవం మరింత పెంచుతారని, మనల్ని కాపాడుకుంటారని అన్నారు.

**10వేల మందికి గృహాలక్ష్మి ఇళ్ల మంజూరు**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నియోజకవర్గానికి మరో 10వేల మందికి గృహ లక్ష్మి ఇళ్లను మంజూరు చేశారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని, సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అన్నీ నెరవేర్చారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మనం మోసమోతామన్నారు. గజ్వేల్‌కు రైలు వచ్చిందంటే సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందని, గజ్వేల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందన్నారు.

**సిఎం కెసిఆర్‌కు అండగా ఉంటాం**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు అండగా ఉంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మంగళవారం గజ్వేల్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి హరీశ్‌రావుకు ఆర్యవైశ్య నేతలు ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గజ్వేల్ నుండి పోటీచేస్తే నామినేషన్ డబ్బులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మాట ఇస్తే తప్పరని, వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గజ్వేల్‌లో విశాలవంతమైన ఆర్యవైశ్య భవన నిర్మాణం దాదాపు పూర్తయ్యిందని, రాబోయే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని ఆర్యవైశ్యులకు సూచించారు.

# చేరికలపై కాంగ్రెస్ అధిష్ఠాన నిర్ణయం అందరికి శిరోధార్యం

### సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధిష్ఠాన నిర్ణయం కార్యకర్తలందరికి శిరోధార్యమని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్ చేరాలనుకుంటున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌కు అధిష్ఠానం సమ్మతి తెలిందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు వంశీ చంద్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని దీనిని అంతం చేయాలని ఆయన కోరారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. కల్వకుర్తిలో ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అయినా వారి గెలుపునకు కృషిచేయాలని ప్రజలను కోరారు. అదిష్ఠానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నడుచుకుంటారని అన్నారు. రంగారెడ్డి జిల్లా నాయకులందరం చర్చలుచేసి ఎవరు పార్టీలోకి వచ్చినా తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకా లను అమలు చేసేందుకు కృత నిశ్చయంగా వుందని ఆయన అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీలో చేరాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్ నిర్ణయించుకున్నారని అన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలి

- మెగా డిఎస్సీ నాలుగు నెలలు వాయిదా వేయాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



నిరుద్యోగుల ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వేలాది మంది నిరుద్యోగ యువత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీని బడ్జెట్ కోణంలో చూడకూడదని, నేటి చిన్నారులను భావి భారత పౌరు లుగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులు ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు 25 వేలకుపైగా ఖాళీలు ఉంటే కేవలం ఐదు వేల పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించటం ఎన్నికల లబ్ధికోసమేనని ఆరోపించారు. ఐదున్నర లక్షల మంది అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ ఉంటే, కేవలం 5,089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించి, నిరుద్యోగులను ఆందోళనకు గురిచేశారని ధ్వజమెత్తారు. టెట్ పరీక్ష ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖామంత్రి ప్రకటించినప్పటికీ, ఇప్పుడు టెట్ పరీక్ష రాయకముందే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, అభ్యర్థులను అయోమయానికి గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మెగా డీఎస్సీకి నాలుగు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో యువత ప్రాణాలకు తెగించి పోరాడిందే ఉద్యోగాల కోసమని గుర్తు చేశారు. తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ధర్నాకు మద్దతు తెలుపుతూ నిరుద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని, వెంటనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసే వరకు నిరుద్యోగులు చేసే పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# టిఎస్ఆర్టీసి చైర్మన్ పదవి సంతృప్తినిచ్చింది

### బాజిరెడ్డి గోవర్ధన్ పదవీవిరమణ, సిబ్బంది ఆత్మీయ సన్మానం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించడం తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని ఆ సంస్థ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్టీసీ చైర్మన్‌గా పని చేసిన కాలం మరచిపోలేనిదని పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్‌గా రెండేళ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆర్టీసీతో తనకు అనుబంధం ఉందన్నారు. తాను, ఎండీగా సజ్జనార్ 18 రోజుల వ్యవధిలోనే బాధ్యతలు స్వీకరించామనీ, ఆ సమయంలో ఎన్నో సవాళ్లు తమకు స్వాగతం పలికాయని గుర్తు చేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూనే సంస్థ బాగుండాలనీ, 45 వేల ఉద్యోగులకు భరోసా కల్పించాలని అనునిత్యం తపించామని చెప్పారు. తన పదవీ కాలంలోనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే సత్ఫలితాలు వస్తున్నాయనీ, ఈ సందర్భంగా తోడ్పాటు అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ చైర్మన్‌గా బాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా సంస్థ సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. తాను రాజకీయ నాయకుడిలా కాకుండా సంస్థతో మమేకమై పనిచేసి సంస్థను ముందుకు నడిపించారని పేర్కొన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ.1600 కోట్ల నష్టాన్ని తగ్గించామని చెప్పడానికి తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సంస్థ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారనీ, ఫలితంగానే సంస్థలోని ప్రతీ ఉద్యోగికీ 1వ తేదీనే జీతాలను సంస్థ ఇస్తోందని ఈ సందర్భంగా సజ్జనార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీవోవో డా.వి.రవీందర్, జేడీ సంగ్రామ్‌సింగ్‌జి, ఈడీలు మునిశేఖర్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్ నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్‌ల పాసింగ్‌ఔట్ పెరేడ్



కమాండెంట్ నుంచి బ్యానర్‌ను అందుకుంటున్న అగ్నివీర్

**హైదరాబాద్ (అల్వాల్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** రెండవ బ్యాచ్ అగ్నివీర్‌ల పాసింగ్ అవుట్ పరడ్ మంగళవారం జరిగింది. నగరంలోని మోహిదీపట్నం ఆర్టీలరీ సెంటర్‌లో 2700 మంది 31 వారాలు పాటు శిక్షణ పొందారు. పాసింగ్ అవుట్ పరడ్‌కు ముఖ్య అతిధిగా తెంగాణా, ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాం డింగ్ అధికారి మేజర్ జనరల్ రాకేష్ మనోచా విచ్చేసి పెరేడ్‌ను పర్యవేక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అగ్నివీర్‌లు దేశంలోని వివిధ ప్రాంతాల్లో గల ఆర్టీలరీ యూని ట్‌లులో పూర్తి స్థాయి సైనికుడిగా విధులులో చేరుతారు. అగ్నివీర్‌లు దేశ రక్షణ కోసం క్రమశిక్షణతో కూడిన విధులను నిర్వర్తిం చాలని మేజర్ జనరల్ రాకేష్ మనోచా కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నివీర్‌లు కుటుంబ సభ్యులు సీనియర్ సైనికాధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి

### ఆర్టీసి జెఎసి కన్వీనర్ హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ముదిరాజ్‌లకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని టీజేఎంయూ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఏసి కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లకు వచ్చే ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం టీ పీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కొల్లూరు జగన్మోహన్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గంటా సత్యం ముదిరాజ్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, యూత్ వింగ్ అధ్యక్షుడు సురేశ్ ముదిరాజ్‌తో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో ముదిరాజ్ అత్యధిక సంఖ్యలో ఉన్నారనీ, అయినప్పటికీ రాజకీయంగా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్న ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలనీ లేనిపక్షంలో ముదిరాజ్‌లకు 10 శాతం రిజర్వేషన్లను ప్రత్యేకంగా కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాలలో ముదిరాజ్‌లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే శక్తిగా ఉన్నారనీ, ఈ నియోజకవర్గాలలో ముదిరాజ్‌లకు ఎక్కువ సీట్లు కేటాయించాలని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ రేవంత్ రెడ్డిని కోరారు.



జలసాధ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# 5 శాతం ఐఆర్ ఒప్పకోం.. 40 శాతం ఇవ్వాల్సిందే

### తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఐదుశాతం మధ్యంతర భృతి (ఇంటిరియం రిలీఫ్ ) ప్రకటించి జీవో 133 విడుదల చేసిందని దీన్ని ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది. ఈమేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుప్రభుత్వ కార్యాలయాల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఎర్రమంజిల్ జలసౌద వద్ద జరిగిన కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిసి మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద మూడు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని ఈమూడు డిఏలు కలిపి 11 శాతం రావాల్సి ఉందన్నారు. 11శాతాన్ని పెండింగ్‌లో ఉంచుకుని 5శాతం ఐఆర్ ఇవ్వడం అంటే ఉద్యోగులను అవమానించడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐఆర్‌జీవోను రద్దు చేసి 40శాతం ఐఆర్‌తో కొత్తజీవో ఇవ్వాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లింపు తక్షణమే విడుదల చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రంలోని బిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్ల సంఘాలను ఐక్యం చేసి పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిసిమహిళా సంఘం అనురాధ, ఉపధ్యక్షులు శామీమ్, బిసి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు చక్రధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికిరణ్‌గౌడ్, మేడ్చల్ కన్వీనర్ ప్రేం సాగర్, ఉమా మహేశ్వర్ ,సెక్రటరీ నాయకోటి రవి, మెదక్ కన్వీనర్ లింగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.




నారాయణగూడ చౌరస్తాలో బ్లాక్‌డేను పాటిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

# రైతుల మరణానికి నిరసనగా బ్లాక్‌డే పాటించిన రైతు, కార్మిక సంఘాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో నలుగురు రైతులు, విలేకరి మరణానికి కారణమైన అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస మద్దతు ధరల చట్ట చేయాలని డిమాండ్ చేస్తూ రైతు, కార్మిక సంఘాలు మంగళవారం నారాయణగూడ చౌరస్తాలో నల్ల జెండాలతో 'బ్లాక్ డే ' కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా టి.సాగర్, పశ్యపద్మ, (సంయుక్త కిసాన్ మోర్చా), బాలమల్లేష్ (బికెఎంయు), ఎస్.బాల్‌రాజ్ (ఎఐటియుసి), పాలడగు భాస్కర్, జె.వెంకటేష్ (సిఐటియు) సూర్యం (ఐఎఫ్‌టియు) తదితరులు మాట్లాడుతూ లఖింపూర్‌లో అజయ్‌కుమార్ మిశ్రా కారణంగా అన్యాయం నలెగురు రైతు నాయకులు, ఒక విలేకరి చనిపోయారని, ఇందుకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయమంత్రిని ఆయన కుమారుడిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, శోభన్, ధర్మానాయక్, ఎస్.రమ, కిషోర్, ప్రేమ్‌పావని, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పోలీసు అధికారులు సంసిద్ధంగా ఉండాలి



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి రమేశ్‌నాయుడు

- రాజన్న సిరిసిల్ల జోన్ డిఐజి రమేశ్‌నాయుడు

**మెదక్ అర్బన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తుకు పోలీసు అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నూతన పోలీస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్‌లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాలను సందర్శించి జిల్లాలో నమోదువుతున్న కేసుల గురించి డీఐజీ రమేష్ నాయుడు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు తయారు చేయాల్సి ఉంటుందని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఓటరు జాబితా, ఎన్నికల సంఘం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు జారీ చేసిన మార్గదర్శకాల సముదాయం మోడల్ ప్రవర్తనా నియామవళి, ఎన్నికల తేదీలు ప్రకటించిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు పాటించాల్సిన అంశాలు, ఎన్నికల నిర్వాహణలో పోలీసుల పాత్ర, భద్రతా దళాల డిప్లాయ్‌మెంట్, నామినేషన్ దాఖలు నుండి ప్రచార పర్వం, పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై చేపట్టే ప్రణాళికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచార వ్యవధి నియంత్రణ, మొడల్ ప్రవర్తనా నియమావళి చట్టం, నియమావళి ఉల్లంఘనకు భారతీయ శిక్షా స్మృతి, క్రిమినల్ ప్రొసీజల్ కోడ్, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 వంటి వివిధ చట్టాల అమలు, సమస్యలు సృష్టించి వ్యక్తుల బైండోవ్ మొదలైన అంశాలను సిబ్బందికి కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ఫణింద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, జిల్లా సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



మంగళవారం ఇందూరులో నిజమాబాద్-సిదిపేట రైలు ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళసై తదితరులు

# ఎన్డీయేలోకి వస్తానన్న కెసిఆర్

≫ దీనికి తాను స్పందిస్తూ ఇది రాజరికం కాదు. ప్రజాస్వామ్యమని కెసిఆర్‌తో చెప్పా, మీరేమైనా రాజులా, యువరాజుని సిఎం చేయడానికి అని ప్రశ్నించానని మోదీ తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైంది కాదని చెప్పానని, ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని, ఎవరు అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పానని మోదీ పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతి భాగోతాన్ని నేను చెప్పానని, అదే ఆఖరు రోజు అని, నాటి నుంచి మళ్లీ నా కళ్లలోకి కళ్లు పెట్టి చూడ్డానికి సిఎం కెసిఆర్‌కు ధైర్యం చేయలేదని పేర్కొన్నారు.

కెసిఆర్ గతంలో జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత నాతో అప్యాయంగా ఉన్నాడని, ఢిల్లీకి వచ్చి నాపై ప్రేమ కురిపించారని ప్రధాని మోడీ తెలిపారు. నా కోసం పెద్ద పెద్ద పూలమాలు తీసుకొచ్చేవారని, కెసిఆర్ గతంలో ఎన్నడూ అంత ప్రేమ చూపలేదని, అది ఆయన వ్యక్తిత్వంలోనే లేదని పేర్కొన్నారు. నా నేతృత్వంలోనే దేశం దూసుకుపోతోందని కెసిఆర్ భజన చేశారని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ మేయర్ ఎన్నికల్లో మద్దత్వివాలని కోరారని, కానీ నేను మద్దతు ఇవ్వనని గట్టిగా చెప్పానని, ఆ రోజు బిజెపి 48 సీట్లు గెలిచిందని, అయినా విపక్షంలో కూర్చున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ద్రోహం చెయ్యమని కెసిఆర్‌కు స్పష్టం చేశానని, మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదని తేల్చి చెప్పామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీన్ మొత్తం మారిపోయిందని, జిహెచ్ఎంసీ తర్వాత తెలంగాణ తరఫున గట్టిగా పోరాడాలని బిజెపి నిర్ణయించిందన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది. ఎంతో మంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబం బాగుపడింది. కెసిఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కెసిఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. వీరలంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని లూటీ స్వామ్యంగా మార్చేశారని, భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాముఖ్యత ఉండాలి కానీ కుటుంబ పాలనకు ప్రాముఖ్యత ఉండకూదని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులనూ బిఆర్ఎస్ దోచుకోంటోంది. కుటుంబ పాలనకు ప్రజలకు మరో అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు. ఉద్యోగాల్లో అసలైన యువతకు అవకాశం రావడం లేదని ఆరోపించారు. నమ్మకం ఉంచి తెలంగాణ బిజెపికి అవకాశం ఇస్తే, బిఆర్ఎస్ దోచుకున్నదంతా ప్రజల ముందు ఉంచుతాం అని మోడీ పేర్కొన్నారు. మా వాళ్లను గెలిపించండీ, మీ పాదాల దగ్గర ఉంచుతా... బిజెపి అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పాపాలను ఒక్కొక్కటి బయటకు తీస్తామని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అవసరం లేదు. వేలాది మంది బలిదానం చేసి సాధించిన రాష్ట్రాన్ని ఒకే కుటుంబం కబ్జా చేసిందన్నారు. ఇక్కడి ప్రజల కలలను తుంచేశారన్నారు.

**శంకుస్థాపన నేనే... ప్రారంభోత్సవం నేనే...**

తెలంగాణ ప్రజల్లో చాలా టాలెంట్ ఉందని, అన్నింటిని మించి కరోనా కష్టకాలంలో తెలంగాణ దేశానికే వ్యాక్సిన్ ఇచ్చిందని మోదీ చెప్పారు. తెలంగాణలో ప్రతిభకు కొదవ లేదని, మీ ఉత్సాహం చూస్తుంటే మనసు ఉప్పొంగిపోతోందన్నారు. నిజాం నవాబులు హైదరాబాద్‌ను వదలకపోతే ఒకేఒక్క గుజరాతీ బిడ్డ వల్లభాయ్ పటేల్ వారిని తరమేశారని గుర్తు చేశారు. ఇప్పుడుగుజరాతీ బిడ్డనైన తాను తెలంగాణను అభివృద్ధి చేస్తానని తెలిపారు. మాట ఇచ్చిన తర్వాత నిలబెట్టుకుంటామన్నారు. ఎన్టీపిసి విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణకే వినియోగిస్తున్నారని, రైల్వే, ఆరోగ్య పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం చేశామన్నారు. నిజామాబాద్ మహిళలు, రైతులకు ధన్యవాదాలు, మీరు ఇచ్చిన అపురూప స్వాగతంతో ధన్యుడిని అని చెప్పడంతో పలుసార్లు ప్రసంగం మధ్యలో నా కుటుంబ సభ్యులారా అని తెలుగులో ప్రజలను ఉద్దేశించి సంబోధించారు. ఈరోజు తెలంగాణలో రూ.8వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులను ప్రారంభించానని, ఇందులో విశేషమేమిటంటే నేను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును నేనే ప్రారంభించానని అన్నారు.

**రూ.8,021 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలు**

ప్రధాని నరేంద్రమోడీ నిజామాబాద్ పర్యటనలో భాగంగా రూ.8,021 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా రామగుండంలోని రూ.6వేల కోట్లలో చేపట్టిన నిర్మించిన అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల తొలి యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. 20 జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ విభాగాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మనోహరాబాద్-సిద్దిపేట మధ్య నిర్మించిన 76 కి.మీ. రైలు మార్గాన్ని మన్మాడ్-ముద్కేడ్-మహబూబ్‌నగర్-డోన్ మధ్య చేపట్టిన రైల్వేలైన్ల విద్యుదీకరణ ప్రాజెక్టును సిద్దిపేట-సికింద్రాబాద్ మార్గంలో రైలు సర్వీసును ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 427879
2nd Prize Rs.7000/- 93196
3rd Prize Rs.3500/-
05866 12953 44747 53641 56346
62107 64529 66762 79730 92802
4th Prize Rs.200/-
0824 1058 1209 4050 5072 6308 6515
7517 8286 8380
5th Prize Rs.100/-
0058 0643 2245 3635 3778 5380 5398
6206 6591 9529
6th Prize Rs.50/-
0064 1740 3385 4692 6036 7995 9636
0269 2000 3400 4873 6278 8003 9792
0322 2031 3422 4912 6687 8015 9813
0672 2193 3436 4973 6692 8021 9815
0681 2267 3529 5048 6989 8353 9824
0799 2533 3550 5092 7026 8371 9853
0933 2562 3634 5139 7065 8436 9906
0947 2799 3921 5250 7066 8579 9924
0952 2866 3933 5485 7105 8580 9994
1171 2872 3965 5645 7180 8997 9998
1292 2936 3983 5737 7201 9104
1306 3105 4177 5768 7337 9342
1431 3111 4327 5914 7613 9429
1671 3131 4526 5983 7702 9438
1689 3177 4580 6033 7899 9504

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 677375
2nd Prize Rs.7000/- 29990
3rd Prize Rs.3500/-
06387 14450 15298 23267 49299
69684 71430 72232 76531 88715
4th Prize Rs.200/-
0577 0793 1034 1256 2500 7958 7994
8019 8372 9003
5th Prize Rs.100/-
0644 1280 1432 2357 4160 4891 5418
5468 8407 9444
6th Prize Rs.50/-
0122 1826 2968 4215 5850 7785 9230
0219 1834 2978 4216 5979 8037 9261
0406 1985 3086 4326 6115 8170 9331
0409 2175 3165 4443 6175 8436 9344
0477 2223 3181 4518 6186 8462 9370
0555 2338 3202 4701 6216 8555 9411
0669 2361 3261 4748 6231 8556 9442
0800 2520 3330 4915 6509 8597 9518
0917 2575 3416 5057 6550 8630 9527
1202 2596 3427 5156 6571 8717 9585
1374 2677 3477 5157 6678 8782
1426 2701 3868 5190 6697 8911
1438 2772 3871 5254 7364 8920
1516 2842 4162 5511 7578 9017
1725 2897 4212 5512 7782 9049

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:03/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 194436
2nd Prize Rs.7000/- 65453
3rd Prize Rs.3500/-
36541 36898 41444 51155 67876
72467 82738 94658 95584 95618
4th Prize Rs.200/-
0127 0424 0684 0754 4011 4139 6317
6687 8847 9804
5th Prize Rs.100/-
0989 1125 1539 2499 4014 6105 6829
6900 8123 9212
6th Prize Rs.50/-
0019 1863 3382 4453 5793 7312 8880
0041 1943 3488 4619 5829 7489 8923
0608 2012 3515 4662 6127 7579 8985
0611 2014 3565 4673 6329 7797 9249
0671 2087 3569 4687 6458 7808 9398
0868 2213 3612 4739 6619 8083 9441
0876 2249 3616 4876 6621 8090 9544
1095 2321 3794 4927 6655 8097 9729
1112 2485 3803 4956 6693 8175 9746
1161 2629 3897 5311 6729 8200 9815
1192 2719 3990 5349 6968 8428
1301 2816 4030 5617 7047 8441
1413 2879 4101 5657 7152 8496
1517 3254 4242 5690 7196 8783
1663 3315 4433 5778 7219 8855

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 583182
2nd Prize Rs.7000/- 56477
3rd Prize Rs.3500/-
14992 15931 23220 24707 39815
47771 65538 79417 89176 93904
4th Prize Rs.200/-
0489 1488 1845 2271 2424 3466 3614
5824 8720 8792
5th Prize Rs.100/-
0371 0927 0967 2153 3287 3770 4969
5631 9525 9657
6th Prize Rs.50/-
0026 1742 3097 4983 6494 7503 9552
0401 1928 3157 5123 6523 7709 9669
0422 1980 3306 5157 6570 7747 9751
0427 2025 3309 5208 6589 7756 9788
0455 2090 3416 5403 6618 8147 9798
0620 2126 3668 5411 6638 8220 9801
0651 2139 3816 5521 6648 8394 9827
0694 2423 3969 5691 6693 8721 9851
0712 2425 4120 5768 6732 8760 9876
0719 2508 4167 5789 6798 8817 9901
0804 2606 4180 5839 6862 8821
1007 2690 4372 5925 7200 8881
1044 2838 4466 5987 7212 9039
1210 2867 4814 6125 7346 9159
1307 3014 4911 6469 7502 9541

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 939947
2nd Prize Rs.7000/- 52379
3rd Prize Rs.3500/-
18935 25848 29370 39510 43261
45398 58433 58469 66228 79951
4th Prize Rs.200/-
0054 2188 2366 2728 5232 5421 5504
6607 7239 8193
5th Prize Rs.100/-
0116 1846 1856 2802 4558 4795 5015
6267 6982 9624
6th Prize Rs.50/-
0020 1865 3197 5032 6523 8366 9465
0028 1872 3250 5114 6646 8388 9514
0187 1940 3376 5166 6680 8500 9531
0383 2160 3394 5268 6892 8503 9594
0739 2221 3410 5287 6942 8750 9645
0761 2397 3792 5303 7183 8759 9711
0849 2583 3991 5518 7195 8781 9772
0872 2787 4042 5606 7213 8816 9915
1127 2839 4080 5662 7366 8830 9933
1454 2860 4191 5707 7415 8878 9976
1620 2908 4648 6084 7640 8941
1637 3047 4681 6175 8013 8996
1777 3082 4827 6226 8114 9325
1792 3083 5018 6320 8146 9383
1839 3094 5022 6445 8195 9393

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 321694
2nd Prize Rs.7000/- 89707
3rd Prize Rs.3500/-
05395 13574 19771 43475 43802
49912 77221 78394 84919 95505
4th Prize Rs.200/-
0743 1150 1760 5703 6183 8262 8319
9005 9372 9491
5th Prize Rs.100/-
0118 0449 0865 1246 1921 4466 5532
6584 9014 9111
6th Prize Rs.50/-
0001 1376 2880 4749 5639 7645 9109
0020 1538 2925 4835 5753 7713 9406
0214 1551 3044 4854 5931 7786 9412
0376 1570 3253 4909 6019 7890 9657
0470 1661 3254 4956 6155 8429 9688
0696 1733 3383 4977 6365 8451 9739
0767 1801 3655 5037 6682 8579 9747
0781 1807 3787 5110 6801 8652 9856
0856 1937 3870 5154 6875 8661 9860
0879 1938 3903 5177 6936 8778 9898
0974 2150 3984 5258 7002 8825
1186 2432 4130 5259 7190 8829
1219 2439 4382 5330 7302 8904
1242 2595 4636 5350 7332 9026
1320 2722 4699 5391 7417 9031

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 947943
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
03711 07829 15402 27526 27790
36037 39674 49593 82068 97008
4th Prize Rs.200/-
1179 1297 2917 3453 5569 6104 6340
6689 8333 8637
5th Prize Rs.100/-
0131 1964 2051 3641 4614 5583 6021
9049 9515 9888
6th Prize Rs.50/-
0042 1862 3214 4769 6437 7831 9189
0210 1999 3281 4807 6542 8018 9258
0262 2029 3380 4828 6584 8158 9270
0296 2125 3482 4849 6964 8251 9358
0366 2203 3591 4892 6986 8267 9468
0531 2301 3607 5060 7089 8492 9563
0674 2478 3642 5190 7174 8547 9568
0802 2639 3655 5219 7251 8699 9929
0832 2700 3715 5280 7284 8706 9947
1361 2757 3732 5382 7291 8831 9949
1471 2766 4053 5811 7304 8848
1585 2968 4196 5825 7338 8851
1746 3008 4208 5861 7341 9074
1782 3066 4764 5913 7485 9080
1820 3212 4766 6348 7504 9092

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 657120
2nd Prize Rs.7000/- 07588
3rd Prize Rs.3500/-
03751 05136 12474 49962 61017
61040 67432 68587 73090 80612
4th Prize Rs.200/-
0484 0806 3634 3871 4635 6130 7429
7880 7970 9367
5th Prize Rs.100/-
0710 1042 2444 2463 3165 3400 4262
5235 7320 8288
6th Prize Rs.50/-
0044 1991 3310 4708 6382 8341 9274
0192 2314 3639 4944 6448 8358 9332
0453 2349 3646 5344 6616 8441 9409
0481 2364 3702 5382 6909 8606 9441
0492 2431 3750 5389 7267 8664 9494
0560 2516 3790 5419 7319 8797 9591
0679 2585 3898 5433 7338 8830 9638
0816 2599 4086 5490 7370 8865 9808
0830 2671 4141 5564 7375 8957 9863
0978 2899 4415 5651 7498 8991 9983
1354 2916 4426 5906 7860 9026
1376 2935 4640 5949 7965 9027
1383 3013 4651 6093 8076 9117
1466 3026 4667 6145 8251 9135
1695 3175 4674 6202 8303 9220

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 739543
2nd Prize Rs.7000/- 26901
3rd Prize Rs.3500/-
05894 07137 12424 45277 72876
78951 83294 83437 86597 94646
4th Prize Rs.200/-
2138 3286 3937 4623 4749 5029 6148
7024 8193 8664
5th Prize Rs.100/-
2564 4277 5183 5633 7286 7492 7615
8483 8906 9195
6th Prize Rs.50/-
0202 2239 4284 5049 6679 7444 9412
0256 2544 4288 5162 6705 7485 9415
0309 2746 4396 5232 6746 7490 9436
0332 2755 4450 5287 6747 7675 9605
0411 3200 4470 5333 6788 7956 9689
0768 3214 4492 5544 6847 7999 9705
0798 3230 4501 5552 6866 8003 9749
0904 3237 4595 5591 6996 8130 9860
0919 3255 4706 5780 7072 8211 9882
0982 3531 4776 6111 7089 8250 9998
1287 3576 4785 6390 7109 8439
1362 3732 4828 6551 7118 8654
1444 3745 4859 6600 7370 8809
1646 4108 4948 6617 7417 9108
1920 4267 5021 6651 7439 9217

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 245211
2nd Prize Rs.7000/- 36713
3rd Prize Rs.3500/-
02221 05622 08966 37299 37481
43307 46772 47434 63192 66360
4th Prize Rs.200/-
1411 1770 2151 3779 3968 6790 7402
7705 8138 9991
5th Prize Rs.100/-
0021 3417 3691 4793 5176 5178 6059
6121 6565 6642
6th Prize Rs.50/-
0062 1654 3024 4594 6204 7415 9136
0118 1660 3043 4598 6272 7443 9265
0188 1669 3431 4975 6451 7794 9275
0286 1881 3450 5224 6544 7806 9372
0332 2003 3485 5545 6555 7876 9506
0347 2027 3487 5575 6563 7965 9581
0414 2050 3496 5579 6746 8128 9785
0457 2235 3592 5588 6825 8167 9868
0542 2363 3743 5604 6827 8251 9902
0686 2580 3833 5686 6848 8341 9936
0736 2608 3884 5851 6851 8405
0798 2625 3978 5866 7315 8495
0816 2732 4136 5873 7350 8590
1143 2738 4282 5897 7358 8817
1237 2881 4430 6067 7368 9005

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 913830
2nd Prize Rs.7000/- 24837
3rd Prize Rs.3500/-
24292 35820 46422 57496 68549
79289 81295 81485 92104 92601
4th Prize Rs.200/-
1659 2630 2857 4975 5221 5345 6763
6783 8064 9796
5th Prize Rs.100/-
0646 2967 4424 4480 6211 6607 8289
9493 9664 9809
6th Prize Rs.50/-
0444 1661 3394 4899 5825 7842 9331
0538 2019 3401 4976 5858 7879 9381
0640 2061 3488 4980 6220 8059 9512
0648 2149 3776 5064 6574 8076 9514
0660 2226 3786 5066 6707 8116 9591
0761 2246 3957 5111 6744 8173 9614
0825 2370 4108 5122 7005 8178 9669
0872 2747 4139 5205 7099 8313 9678
0898 2769 4233 5298 7497 8571 9747
1210 2880 4237 5313 7499 8631 9749
1410 2906 4293 5394 7603 8767
1490 3012 4303 5524 7637 8944
1507 3104 4402 5570 7758 9095
1607 3248 4799 5685 7807 9153
1660 3366 4818 5703 7817 9239

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 967250
2nd Prize Rs.7000/- 91513
3rd Prize Rs.3500/-
12468 12913 23538 34897 45170
45687 56801 67691 78891 89292
4th Prize Rs.200/-
0908 2308 2365 2649 3125 5435 8208
8410 9342 9590
5th Prize Rs.100/-
2286 2299 3183 3411 4422 4752 5119
6678 8897 9360
6th Prize Rs.50/-
0208 1866 3344 5102 6408 7084 8731
0218 1927 3541 5114 6428 7136 8796
0725 1955 3846 5115 6441 7237 8890
0741 2078 3970 5193 6511 7581 8958
0771 2097 4119 5240 6621 7656 9041
0830 2249 4190 5292 6666 7793 9202
0982 2271 4191 5436 6731 8141 9224
1035 2579 4352 5499 6733 8166 9405
1081 2595 4369 5802 6736 8281 9718
1129 2672 4413 5955 6774 8331 9722
1384 2910 4461 6057 6779 8430
1399 3146 4574 6111 6792 8457
1529 3154 4611 6132 6858 8684
1640 3198 4860 6208 6863 8692
1847 3220 4868 6400 6938 8710

# బిఎస్పీ ఒంటరి పోటీ

≫ నమొద్దని హితవుపలికారు. ఆయా పార్టీలది ధనబలమైతే బిఎస్పీది మాత్రం స్వచ్ఛమైన ప్రజాబలమని సగర్వంగా విన్నవించారు. ఎన్నికల్లో లబ్దికోసమే ప్రధాని మోదీ తెలంగాణలో పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రకటించారని విమర్శించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉన్న విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఇదే సమయంలో బయార్యరం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయహోదా ఎందుకివ్వలేదని, అలాగే ఐటిఐఆర్ ప్రాజెక్టు రద్దు, కొత్త ఐఐటి, ఐఐఐటి, ఐఐఎంలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు.

బీహార్ రాష్ట్రంలో ఒక్కనెలలోనే జనాభా గణనచేసి 60శాతం బిసిలు ఉన్నారని చెప్పగలిగినప్పుడు అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు తొమ్మిదిన్నర ఏళ్లుగా పాలన సాగిస్తున్న టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్‌లుగానీ ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ఎద్దేవాచేస్తూ అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా సమగ్రసర్వే పేరున పెద్దయెత్తున కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నేటికీ ఆ సర్వే ఫలితాలను బయటపెట్టకుండా రహస్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తూ ప్రజల సొమ్మును స్వార్థానికే వాడుకుంటున్నారని, దాన్ని కేవలం ఒక్కశాతంలేని తమ కులాన్ని అధికారం అట్టిపెట్టుకోవడానికేనని దుయ్యబట్టారు. ఉద్యోగాల పేరిట యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, టీస్పీఎస్పీ బోర్డును రద్దుచేయాలని అక్టోబరు 14న నిరుద్యోగులు తలపెట్టిన సడక్‌బంద్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

**2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీచేసే బిఎస్పీ అభ్యర్థుల తొలిజాబితా :**

1. సిర్పూర్-జనరల్ డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్; 2. జహీరాబాద్-ఎస్సీ జంగం గోపి; 3. పెద్దపల్లి-జనరల్ దాసరి ఉష; 4. తాండూరు-జనరల్ చంద్రశేఖర్ ముదిరాజ్; 5. దేవరకొండ-ఎస్టీ డా. ముడావత్ వెంకటేష్‌చౌహాన్; 6. చొప్పదండి-ఎస్సీ కొంకటి శేఖర్; 7. పాలేరు-జనరల్ అల్లిక వెంకటేశ్వరరావు; 8. నకిరేకల్-ఎస్సీ మేడి ప్రియదర్శిని; 9. వైరా-ఎస్టీ బానోత్ రాంబాబునాయక్; 10. ధర్మపురి-ఎస్సీ నక్క విజయ్‌కుమార్; 11. వనపర్తి-జనరల్ నాగమోని చెన్నరాములు; 12. మానకొండూరు-ఎస్సీ నిషాని రామచందర్; 13. కోదాడ-జనరల్ పిల్లిట్ల శ్రీనివాస్; 14. నాగర్‌కర్నూల్-జనరల్ కొత్తపల్లి కుమార్; 15. ఖానాపూర్-ఎస్టీ బాన్సీలాల్ రాథోడ్; 16. అందోల్-ఎస్సీ ముప్పారపు ప్రకాష్; 17. సూర్యాపేట-జనరల్ వట్టే జానయ్యయాదవ్; 18. వికారాబాద్-ఎస్సీ గోర్లకాడి క్రాంతికుమార్; 19. కొత్తగూడెం-జనరల్ ఎర్ర కామేష్; 20. జుక్కల్-ఎస్సీ పి.మాధవరావులు ఉన్నారు.

# 'క్వాష్' విచారణ 9కి వాయిదా

≫ ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10శాతం ప్రభుత్వ సంస్థ, 90శాతం ప్రైవేటు సంస్థ పేరుతో రూ.100ల కోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు. పిటిషనర్ కౌంటర్ కుడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు, బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తునా న్నరని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు, వచ్చే సోమవారం లోపు కోర్టులో అన్ని పత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.



పాట్నాలోని దానాపూర్ గ్రౌండ్‌లో మంగళవారం పాసింగ్ ఔట్ పెరేడ్ అనంతరం ఆనందోత్సాహాల్లో రెండవ బ్యాచ్ అగ్నివీరులు

# తళుకు బెళుకులతో బరిలోకి!

## ఎన్నికల ప్రచారానికి డిజిటల్ హంగులు

## పోస్టర్లు, బ్యానర్లపై నేతల అనాసక్తి

### ఇంటింటి ప్రచారం చేస్తూనే సోషల్ మీడియాలో పోస్టులు

### ఫేస్‌బుక్, వాట్సాప్, యుూట్యూబ్ చానళ్లే ప్రచారాస్త్రాలు

### డిజిటల్ ప్రచార రథాలతో స్మార్ట్‌గా ప్రచారం

**హైదరాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎన్నికల ప్రచారం కొత్త పోకడలు పోతోంది. ఎన్నికల బరిలో నిలిచిన నేతలు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ వేగంగా ప్రజలకు చేరువ అవుతున్నారు. పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు...ఇప్పుడివన్నీ పాతబడిపోయి వాటి స్థానంలో ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్‌లు ప్రస్తుతం రాజకీయ పార్టీల నేతలకు ప్రధాన ప్రచారా స్త్రాలుగా మారాయి. ఇంటింటి ప్రచారం చేస్తూనే డిజిటల్ ప్రచారంపై పెద్దఎత్తున దృష్టి పెడుతున్న నేతలు ఇందుకు ప్రత్యేకంగా సోషల్ మీడియా టీంలను నియమించుకుంటున్నారు. ఓ ప్రాంతంలో ప్రచారం నిర్వహించి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే చాలు..క్షణాల్లో అది నియోజకవర్గంలోని ప్రజలకు చేరే లా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రజలను వెంటనే ఆకర్శించేందుకు సమయం కూడా కలసి వస్తుండటం కూడా నేతలు ప్రచారానికి డిజి టల్ మీడియాపై ఆధారపడటానికి ప్రధాన కారణం అవుతున్నది. దీంతో పాటు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా అయ్యే ఖర్చుతో పోలి స్తే డిజిటల్ ప్రచారానికి ఖర్చు కూడా తక్కువగా ఉండటంతో ఎక్కువ శాతం రాజకీయ పార్టీల నేతలు డిజిటల్ మీడియాలో ప్రచా రానికే మొగ్గు చూపుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడటంతో ఇప్పటికే ఆయా పార్టీల నుంచి టికెట్లు కన్ఫామ్ అయిన నేతలతో పాటు టికెట్లు పొందడానికి అధినేతల దృష్టిలో పడేందుకు సైతం నేతలు డిజిటల్ మీడియానే ఆశ్రయిస్తున్నారు. చివరకు సోషల్ మీడియా అంటే అంతగా అవగాహన లేని నేతలు సైతం డిజిటల్ మీడియాపైనే ఆధారపడుతున్నారు. తెలంగాణలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం సోషల్ మీడియా ప్రధాన పాత్ర పోషించింది. అన్ని పార్టీల రాజకీయ నాయకులు తమ ప్రచారానికి ప్రధానంపై సోషల్ మీడియాపైనే ఆధారపడ్డారు. ఎల్ఈడీ స్క్రీన్‌లను ప్రచార రథాలకు ఏర్పాటు చేసుకుని తమ తమ పార్టీల నేతల ప్రసంగాలు, వచ్చే ఎన్నికలలో తమ పార్టీ విజయం సాధిస్తే ప్రజలకు ఏం చేస్తానని హామీ ఇచ్చిందో వాటిపై వినూత్న తరహాలో రూపొందించి వాటిని జనసమ్మర్థంగా ఉండే ప్రాంతాలలో ప్రదర్శిస్తూ ఓటర్లను ఆకర్శిస్తున్నారు. దీంతో ఇటీవలి కాంలో డిజిటల్ ప్రచార రథాలకు కూడా డిమాండ్ బాగా పెరిగింది. ఇక నేతలంతా ఎన్నికలలో తమ ప్రచారం కోసం ప్రత్యేకంగా సోషల్ మీడియా టీంలను నియమించుకుంటున్నారు. ఈ సోషల్ మీడియా టీం సభ్యులు ఎప్పటికప్పుడు తమ అభ్యర్థి ప్రచారంలో భాగంగా చేస్తున్న ప్రసంగాలు, ప్రజలను ఆకట్టుకునేలా చేస్తున్న కార్యక్రమాలను వెంటవెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అంతేకాకుండా తమ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులలోని బలహీనతలను ఎత్తి చూపుతూ వ్యంగ్యంగా విమర్శానాస్త్రాలు సంధిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. రకరకాల పేర్లతో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి విభిన్న పద్దతులలో అభ్యర్థి ప్రచారాన్ని పోస్ట్ చేస్తున్నారు. వాయిస్ కాల్స్‌ని రికార్డ్ చేసి తాము ఎవరికి పంపాలని అనుకుంటున్నారో ముందుగానే ఆ నంబర్లను సేకరించి వారికి ఒకే మొత్తంలో బల్క్ మెసేజ్‌లు పంపిస్తున్నారు. గతంలో లౌడ్ స్పీకర్లతో చెవులు పగిలే లాగా పెద్ద సౌండ్ పెట్టి గల్లీ గల్లీ తిరుగుతూ ప్రచారం నిర్వహించిన నేతలు ఇప్పుడు డిజిటల్ ప్రచార రథాలతో స్మార్ట్‌గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల బరిలో నిలిచిన అన్ని ప్రధాన పార్టీలు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ ఈ విషయంలో బీజేపీ ఒకింద ముందు వరుసలో ఉందని చెప్పాలి. గతంలో సంప్రదాయ ప్రచారం నిర్వహించిన సమయంలో నేతలకు రూ.కోట్లల్లో ఖర్చయ్యేది. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా అతి తక్కువ ఖర్చుతోనే నేతలు ప్రచారాన్ని సజావుగా నిర్వహించుకుంటున్నారు. అయితే ఫలితం మాత్రం ఎక్కువగా ఉంటోంది. అయితే, నాయకులు ప్రచారానికి వెళ్లాలంటే కార్యకర్తలు, జెండాలు వంటి ఆర్భాటాలు ఉండాలి. వీటితో పాటు ప్రచారానికి తమ వెంట వచ్చే కార్యకర్తలను ఏదో విధంగా సంతృప్తి పరచాలి. కానీ, సోషల్ మీడియాలో ప్రచారానికి ఇవేమీ అక్కరలేదు. మరోవైపు సోషల్ మీడియాను ఎక్కువగా యూత్ వాడుతున్నారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ చేతిలో లేని యువత ఉందంటే అతిశయోక్తి కాదు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులలో పని చేసే ఉద్యోగులు సైతం ఖాళీ సమయాలలో స్మార్ట్ ఫోన్లలో ఎప్పటికప్పుడు తమ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థుల ప్రచార సరళిని తెలుసుకునేందుకు ఆసక్తిని చూపుతున్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో సంప్రదాయ ప్రచార సరళి వెనక్కి వెళ్లి అన్ని వర్గాల ప్రజలు డిజిటల్ మీడియా వైపే ఆసిక్తి చూపుతుండటంతో దాన్ని అనుసరించడమే తమ విజయానికి బాటలు వేస్తుందని అన్ని పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.10.45, రోహిణి సా.6.29,
వ.ఉ.10.20-11.58,
2) రా.12.21-2.02,
దు.ఉ.11.32-12.20,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ధనమును బాగా ఖర్చు చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపాలను చేపట్టకండి.

**వృషభం :** సంతానం మీ ప్రతిష్టను మరింత పెంపొందింప చేస్తారు. బంధువులతో స్నేహం చేస్తారు.

**మిథునం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు.

**సింహం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్య క్రమాలలో ఆటంకాలు తొలగిపోతాయి. మీకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**తుల :** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**వృశ్చికం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు :** ఆరోగ్య విషయమై శ్రద్ధను కనబరుస్తారు. దైనందిన కార్యక్రమాలలో మార్పులను చేస్తారు.

**మకరం :** రాజకీయ నాయకులతో సంబంధాలు బలపడతాయి. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**కుంభం :** రవాణా సమాచార సంబంధిత ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు.

**మీనం :** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకో గలుగుతారు. బిల్స్ అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెరచాటు ఒప్పందం

≫ ఇండియా కూటమి పైకి మద్దతిస్తున్నట్లు నటించినా లోలోపల కుట్రలు పన్నాయన్నారు. చివరకు వారంతా గత్యంతరం లేకే మహిళా బిల్లుకుమద్దతిచ్చాయన్నారు. వచ్చే ఐదేళ్ల తెలంగాణలో బిజెపికి అధికారం ఇస్తే... బిఆర్ఎస్ దోచుకున్నది అంతా మళ్లీ ప్రజల ముందు ఉంచుతానని ప్రధాని మోడీ చెంప్పారు.

## ముగ్గురికి నోబెల్

≫ బహుమతి ప్రకటించగా, ఈ బుధవారం రసాయనశాస్త్రంలో, గురువారం సాహిత్య విభాగంలో, శుక్రవారంనాడు 2023 నోబెల్ శాంతి పురస్కారం విజేతలను ప్రకటిస్తారు. డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు. 1896లో కన్నుమూసిన ప్రఖ్యాత స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరుతో 1901 లో నోబెల్ పురస్కారాలను ఏర్పాటు చేశారు.

## ఛీటర్‌తో కలవరు..

≫ ఎక్కాలని ఎవరూ అనుకోరని పేర్కొన్నారు. ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం ఇచ్చారని ఓట్లు అడుతున్నారని పేర్కొన్నారు. బిజెపిలో చేరిన వారిపై ఉన్న కేసులు మరుగున పడిపోతాయన్నారు. నేను సిఎం కావడానికి మోడీ అనుమతి అక్కరలేదని పేర్కొన్నారు. 70 ఏళ్ల వయసులో మోడీ వచ్చి అబద్దాలు చెప్పారని, అబద్దాలతో ప్రధాని పదవి గౌరవాన్ని మోడీ తగ్గించారని మంత్రి కెటిఆర్ ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధీ వచ్చి బిజెపికి బీం అంటారు... మోడీ వచ్చి కర్ణాటకలో కాంగ్రెస్‌కు పైసలు పంపామని అంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మీరు ఐటీ బృందాన్ని పంపించి తేల్చుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. చివరి వరకు బిజెపితో నిలబడి కొట్లాడుతామని స్పష్టం చేవారు. ప్రధాని చేసిన పసుపు బోర్డు ప్రకటన... అదో పెద్ద జోక్, హామీ ఇచ్చిన 9 ఏళ్లకు ప్రకటన చేసి వెళ్లారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్లు అవుతుందని ఏం ఇచ్చారని ఓట్లు అడుగుతున్నారన్నారు. డీలిమిటేషన్‌పై విస్తృత చర్చ జరగాల్సి ఉందని, యూపీ, బిహార్ వంటి రాష్ట్రాల్లో జనాభా విపరీతంగా పెరిగిపోతున్నారని ఆందోళన చెందారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఉన్నాయని హర్షించారు. డీ లిమిటేషన్‌పై భవిష్యత్తులో తమ పార్టీతో కలిసివచ్చే రాష్ట్రాలతో చర్చిస్తామని మంత్రి కెటిఆర్ చెప్పారు.



## ఐఆర్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి

### ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

### నగదురహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి

### మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి 5 శాతం ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం పునరాలోచించుకోవాలని టీఎన్‌జీవో విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఎన్‌జీవో కేంద్రం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పే రివిజన్ కమిటీని నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేవలం 5 శాతమే మధ్యంతర భృతి ప్రకటించారని.. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను మంజూరు చేయాలని మంత్రిని టీఎన్‌జీవో నేతలు కోరారు. ఉద్యోగుల నూతన హెల్త్ స్కీమ్(ఈహెచ్‌ఎస్)ను అమలు చేయడం కోసం ఉత్తర్వులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు వెంటనే స్పందించిన మంత్రి హరీష్ రావు రెండు డీఏలను మరియు ఈహెచ్‌ఎస్‌ను వెంటనే అమలు చేస్తానని హామీ ఇచ్చారని సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ తెలిపారు. మధ్యంతర భృతిని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేటి నుండి బతుకమ్మ చీరెల పంపిణీ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** బతుకమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుండి ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. బతుకమ్మ పండుగ సమీపిస్తుండటంతో రాష్ట్రంలో 18 సంవత్సరాలు నించిన మహిళలకు ఈ నెల 4వ తేదీ నుండి పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా వీటికి సంబంధించి ఇప్పటికే 80 శాతం చీరలు పంపిణీ కేంద్రాలకు చేరాయి. ఈ ఏడాది 354 కోట్ల రూపాయల వ్యయంతో చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను సిద్ధం చేశారు. జరీతో పాటు వివిధ రంగుల కలయికతో 250 డిజైన్లలో అధికారులు చీరలను తయారు చేయించారు. వివిధ రకాల ఆకర్షణీయ రంగులు, థ్రెడ్ బోర్డర్ (దారపు పోగుల అంచులు)తో 100 శాతం పాలిస్టర్ ఫిలిమెంట్ నూలు చీరలను తయారు చేయించారు. ఏటా రాష్ట్రంలో సుమారు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తోంది. రేషన్ షాపుల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో వీటిని పంపిణీ చేస్తారని అధికారులు వెల్లడించారు.

## పిజి ఇసెట్ సెకండ్‌ఫేజ్ కౌన్సెలింగ్‌లో 3,592 సీట్ల కేటాయింపు

### 7వ తేదీలోపు కాలేజీల్లో చేరాలి

### అడ్మిషన్స్ కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలోలన ఎంఈ, ఎంటెక్, ఎం ఆర్క్, ఎం ఫార్మసీ, ఫార్మ్ డీ(పీబీ) కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు చేశారు. కన్వీనర్ కోటాలో 5812 సీట్లు అందుబాటులో ఉండగా వాటి కోసం 4820 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 3592 సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు ఈ నెల 7 లోపుగా ఆయా కాలేజీల్లో చేరాలని పీజీఈసెట్-2023 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 26న వెబ్ ఆప్షన్లకు అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించగా.. వారు సెప్టెంబర్ 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారికి 29న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. మంగళవారం సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందినవారు అక్టోబర్ 4 నుంచి 7 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 7922 సీట్లు కన్వీనర్ కోటాలో అందు బాటులో ఉన్నాయి. వాటిలో మొదటి ఫేజ్‌లో 5662 సీట్లు కేటాయించగా వారిలో కేవలం 3638 మంది రిపోర్టు చేశారు. సెకండ్ ఫేజ్‌లో 5812 సీట్లు అందుబాటులో ఉండగా 3592 మందికి సీట్ల కేటాయింపు చేశారు.

## ఎస్‌జిటిల బదలీలకు షెడ్యూల్ జారీ

### 3, 4న స్పౌజ్ పాయింట్లు నమోదు చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టుల బదలీలకు షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ జిల్లా డీఈవోలకు జారీ చేసింది. జిల్లాల్లో స్పౌజ్ పాయింట్ల తొలగింపును, అలాగే ఎక్కడైనా చేర్చుకోవాలనుకుంటే ఈ నెల 3, 4 తేదిల్లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. తరువాత ఈ నెల 5న ఎస్‌జీటీ బదలీలకు సంబంధించిన సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. సీనియారిటీ వారు ఈ నెల 6, 7 తేదిల్లో బదలీల కోసం వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. 8న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ చేసుకోవడానికి అవకాశమివ్వాలని పేర్కొంటూ పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం డీఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మల్టీజోన్-1, 2లోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఎస్‌జీటీల బదలీలకు అవకాశం కల్పించారు. అలాగే మల్టీజోన్-2లోని లోకల్‌బాడీ స్కూల్స్‌లోని స్కూల్ అసిస్టెంట్లకు కూడా బదలీలకు అవకాశం కల్పించారు.

# రైతులకు నెలకు రూ.2,016 పెన్షన్!

### మూడు నుండి ఐదు ఎకరాల భూమి ప్రాతిపదిక

### 47 యేళ్లు కలిగిన వారికి అవకాశం.. సర్కార్ కసరత్తు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతాంగానికి పెన్షనునఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బంధు, రైతు బీమా పథకాలను విజయవంతంగా ముందుక తీసుకెళుతున్న ప్రభుత్వం వీటికి తోడు రైతుల కోసం పింఛన్ స్కీంను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రైతులకు పెన్షన్ పథకం అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలపై ఆర్థిక శాఖ కసరత్తు పూర్తి చేసి కొన్ని ప్రతిపాదనలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. రైతు పించన్ పథకం అమలు నిమిత్తం విధివిధానాలు రూపొందించే పనిలో ఆర్థిక శాఖ అధికారులు బిజీగా ఉన్నారు.

ఈ పథకానికి గాను 47 సంవత్సరాలు నిండిన చిన్న, సన్నకారు రైతులు అర్హులుగా చేయాలని అధికారులు భావిస్తున్నారు. వీరికి 2,016 రూపాయలు చొప్పున పెన్షన్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 ఏళ్ల నిండిన గీత కార్మికులకు పెన్షన్ ఇస్తున్నారు. అయితే వీరి కంటే రైతులకు 3 ఏళ్ల గరిష్ట వయోపరిమితిని తగ్గించాలని దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.?ఇందుకు అనుగుణంగా అధికారులు వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతు బంధు పథకం కింద 67 లక్షల మంది లబ్దిదారులైన రైతులు ఉన్నారు. వీరిలో 47 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఎంత మంది ఉన్నారు, 49 ఏళ్లు నిండిన వారు ఎంత మంది అనే సమాచారానికి సంబంధించి పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా రైతుల బంధు పథకం లబ్దిదారులైన రైతుల్లో ఎంత మందికి భూమి ఉంది, వారిలో 3 నుండి 5 ఎకరాల లోపు భూమి ఉన్న వారి వివరాలపై నివేదిక రూపొందిస్తున్నారు. వీరికే పెన్షను ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ విధంగా రాష్ట్రంలోని 3 నుండి 5 ఎకరాల లోపు భూమి కలిగిన వారికి పెన్షను అమలు చేయడం వల్ల ప్రభుత్వంపై ఏ మేరకు భారం పడుతుందనేదానిపై అంచనాలకు సంబంధించిన ప్రతిపాదనల రూపకల్పనపై అధికారులు దృష్టిసారించినట్లు సమాచారం.

**ఇప్పటికే రైతులకు కేంద్ర పెన్షన్ అమలు**

ప్రస్తుత పరిస్థితుల్లో పంట పండించేందుకు అన్నదాతలు పడుతున్న కష్టాలు, వయసుడిగిన తదుపరి కుటుంబ పోషణ గగనమవుతున్న నేపథ్యంలో వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మన్ ధన్ యోజన పథకాన్ని తీసుకొచ్చింది. తద్వారా రైతాంగానికి కూడా పెన్షన్‌ను తీసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఏడాదికి 36 వేల రూపాయల చొప్పున పింఛన్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి కిసాన్ మన్ ధన్ యోజన కింద 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు వరకూ ఏ రైతు అయినా ఈ పథకంలో చేరితే 60 సంవత్సరాల తర్వాత నెలకు 3 వేల రూపాయల చొప్పున పెన్షన్ ఇస్తుంది. అయితే రైతు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకం ఖాతాదారునిగా ఉన్న వారు నేరుగా ప్రధానమంత్రి కిసాన్ మన్ ధన్ స్కీంలు రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులు బాటు కల్పించింది.కిసాన్ మన్ ధన్ యోజన పథకం కింద నమోదైన రైతులు 55 రూపాయల నుండి 200 రూపాయల వరకూ నెలవారీ ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. రైతు అకాల మరణం చెందితే జీవిత భాగస్వామికి ఈ పథకం వర్తిస్తుంది. ఆ తరువాత ఆమెకు 50 శాతం పింఛను కూడా ఉంటుంది. పెన్షన్ సదుపాయాన్ని పొందాలనుకున్న రైతులు వారి ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, వయస్సు సర్టిఫికెట్,ఆదాయ ధృవీకరణ పత్రం, సర్వే నెంబర్, బ్యాంకు ఖాతా పాస్ బుక్, మొబైల్ నెంబర్, పాస్‌పోర్టు సైజు ఫొటోను సమర్పించాల్సి ఉంటుంది.

# ఎన్నికల వ్యయం పెంచండి

### ఇసికి రాజకీయ పార్టీల వినతి

### ఆటో,ట్రక్కు,రోడ్డు రోలర్ వల్ల కారు గుర్తుకు నష్టం: బిఆర్‌ఎస్

### మద్యం, డబ్బుల ప్రలోభాలు లేకుండా చూడాలి: కాంగ్రెస్

### కేంద్ర బలగాలను పెద్ద సంఖ్యలో దింపండి: బిజెపి డిమాండ్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 3:** అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడటంతో రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం ఊపందుకోంది.రాజకీయ పార్టీలతో పాటు ఎన్నికల సంఘం కూడా ఆ దిశగా చర్యల్ని వేగవంతం చేసింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం బృందం మంగళవారం హైదరాబాద్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా, ఈవీఎంల సన్నద్ధం,అధికారులకు శిక్షణ,అవగాహనా కార్యక్రమాలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. రానున్న వారం,పది రోజుల్లోపు ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఈసీ బృందం మూడు రోజుల పాటు పలు సమీక్షలు నిర్వహించనుంది. మంగళవారం కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్ అనుప్‌చంద్ర పాండే సమక్షంలో కేంద్ర ఎన్నికల ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులతో విడివిడిగా సమావేశమయ్యారు. ఎన్నికల ఏర్పాట్లు,ఓటర్ల జాబితాపై అభిప్రాయాలను సేకరించారు. పలు పార్టీలు ఎన్నికల వ్యయం పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా చూడాలని విపక్ష పార్టీల నేతలు కేంద్ర ఈసీని కోరారు. అధికార పార్టీ బిఆర్‌ఎస్ తరపున రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ హాజరయ్యారు. ఎన్నికల గుర్తుల విషయంలో తమకున్న అభ్యంతరాలను ఈసీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆటో,ట్రక్కు,రోడ్డు రోలర్ గుర్తుల వల్ల కారు గుర్తుకు కలుగుతున్న నష్టాన్ని వివరించామని ఆ గుర్తుకు సంబంధించిన తమ పిటిషన్‌ను రెండు,మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు తెలుగులోకి కూడా అనువదించాలని కోరినట్లు తెలిపారు. దరఖాస్తులు అన్నీ పరిష్కరించే వరకు ఓటర్ల తుది జాబితా ప్రకటించవద్దని కాంగ్రెస్ నేతలు కోరారు. ఈసీ ప్రతినిధులతో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ సమావేశమయ్యారు. ప్రభుత్వ డబ్బుతో ఓట్ల కొనుగోలు ప్రయత్నాలు ఆపాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణలో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరపాలంటే మద్యం,డబ్బుల ప్రలోభాలు లేకుండా అపాలని ఈసీని కోరామని పేర్కొన్నారు. గతంలో డబ్బుల పంపకంపై వచ్చిన ఆరోపణలను వారి దృష్టికి తీసుకెళ్లామని మీడియాకు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు కేంద్ర బలగాలను పెద్ద సంఖ్యలో రంగంలోకి దింపాలని, ఎక్కువ మంది పరిశీలకులను నియమించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో లోపాల గురించి వివరించామని బిజెపి ప్రతినిధి ఓం పాఠక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి తప్పులు చేస్తోందని ఈసీ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు రాఘవేంద్ర ప్రతాప్ హాజరయ్యారు. ఒక ఇంట్లోని ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలోనే ఉండేలా చూడాలని కోరారు. ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని ఆధార్ కార్డును ఓటరు ఐడీతో ఖచ్చితంగా అనుసంధానించాలని కేంద్ర ఈసీని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ కోరారు. పోలింగ్‌కు మూడురోజుల ముందు వరకు కూడా ఓటర్ల నమోదు జరగాలని సిపిఎం పార్టీ చెందిన డీజీ నర్సింహారావు ఈసీని కోరినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలన్నారు. ఓటరు జాబితా సమగ్రంగా ప్రక్షాళన జరగాలని కోరారు. రాష్ట్రంలో బిజెపి,బిఆర్‌ఎస్,కాంగ్రెస్ నాయకులు విచ్చల విడిగా ప్రవర్తిస్తున్నారని ఈసీ నిఘా పెట్టాలని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయార్య అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ముగిసిన అనంతరం ఈసీ ప్రతినిధులు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో భేటీ అయ్యారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం,ప్రలోభాల నియంత్రణా చర్యలపై సమీక్ష నిర్వహించారు.

# గిరిజన హాస్టల్‌లో మళ్లీ ఫుడ్ పాయిజన్

### 18 మంది బాలికలకు అస్వస్థత

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** గిరిజన హాస్టల్‌లో మళ్లీ ఫుడ్ పాయిజన్ కావడం తీవ్ర చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు మరోసారి ఫుడ్ పాయిజన్ బారిన పడటంతో కలకలాన్ని రేకెత్తిస్తోంది. అగస్టు 14వ తేదీన మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాలలో 280 మంది విద్యార్థినులు అస్వస్థకు గురి కాగా, అదే హాస్టల్‌లో తాజాగా మరోసారి ఫుడ్ పాయిజన్ బారినపడ్డారు. ఫుడ్ పాయిజన్ కారణంగా హాస్టల్‌కు చెందిన 18 మంది విద్యార్థులు మరోసారి అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డారు. హాస్టల్ విద్యార్థుల వివరాల ప్రకారం ఉదయం టిఫిన్‌లో భాగంగా కిచిడీ ఇచ్చారు. అది తిన్న తర్వాత 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు ఇబ్బంది పడగా, వారిని వార్డెన్ సమీపంలోని ఆసపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

తదుపరి మరో 15 మంది బాలికలు అస్వస్థతకు గురికాగా 108లో అచ్చంపేట్ ఏరియా హాస్పటల్‌కు తరలించారు. వీరిలో ఐదుగురు బాలికలను మెరుగైన చికిత్స కోసం నాగర్‌కర్నూల్ జిల్లా హాస్పటల్‌కు తరలిం వైద్యం అందించారు. కాగా నెల రోజుల వ్యవధిలో రెండోసారి ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### మృతుల్లో చిట్యాల సర్పంచ్‌సహా మరొకరు

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబరు 3:** రోడ్డు ప్రమాదంలో అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సర్పంచ్ బొమ్మరబోయిన రామారావు(40), అదే గ్రామానికి చెందిన నక్క పెంటయ్య(56) ఇద్దరు మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం హాలియాలోని మిర్యాలగూడ రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం స్విఫ్ట్ కారు నెంబర్ ఏపీ24 ఏజీ3645లో అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామానికి చెందిన సర్పంచ్ బొమ్మరబోయిన రామారావు, నక్క పెంటయ్య, మరకబోయి వెంకటేశ్వర్లు, చినదిబ్బయ్య, చినఏడుకొండలు సాగర్ నుంచి మిర్యాలగూడ వెళ్తుండగా హాలియాలోని మిర్యాలగూడ రోడ్డులో రోడ్డుపై అజాగ్రత్తగా నిలబెట్టిన అశోక్ లే ల్యాండ్ టీఎస్05యూఈ4359 వాహనంను ముందు నుండి ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న బొమ్మరబోయిన రామారావు, నక్కా పెంటయ్యలకు బలమైన దెబ్బలు తగిలాయి. వీరిని అస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అదే విధంగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. మృతుడు రామారావు కుమారుడు గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి గురైన కారు ఇన్‌సెట్- బొమ్మరబోయిన రామారావు సర్పంచ్(ఫైల్), నక్కా పెంటయ్య(ఫైల్)

## ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్‌లో 785 మందికి సీట్ల కేటాయింపు

### సీటు పొందిన వారు 7లోగా కాలేజీల్లో చేరాలి

### అడ్మిషన్స్ కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పీఈసెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును చేశారు. రాష్ట్రంలో 1819 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 785 సీట్లు మొదటి విడతలో కేటాయించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1819 సీట్ల కోసం 989 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 785 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేశారు. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను గత నెల 19న జారీ చేయగా 20 నుంచి 25 వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 24, 25న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించి.. 27న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించారు. వారికి వెబ్ ఆప్షన్లకు సెప్టెంబర్ 28, 29 తేదిల్లో అవకాశం కల్పించారు. 30న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ అవకాశం కల్పించారు.ఫేజ్-1 సీట్ల కేటాయింపును మంగళవారం చేశారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 7 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుంచి క్లాసులు ప్రారంభం అవుతాయని రమేష్‌బాబు తెలిపారు.

## బిసి గురుకుల అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాలకు 6, 7 తేదీల్లో కౌన్సెలింగ్

### రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహణ

### దరఖాస్తు చేసుకున్న వారు హాజరుకావాలి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో కౌన్సెలింగ్‌ను ఈ నెల 6, 7 తేదిల్లో నిర్వహిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో గత నెల 30 వరకు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. వ్యవసాయ యూనివర్సిటీ నిర్వహించిన అగ్రిసెట్-2023 ప్రవేశ పరీక్షలో అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వనపర్తి మరియు కరీంనగర్‌లో ఉన్న మహిళా కాలేజీల్లో కోర్సులను అందిస్తున్నట్టు మల్లయ్య భట్టు తెలిపారు. అగ్రిసెట్-2023లో సాధించిన ర్యాంక్, రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్ల కేటాయింపు చేయనున్నట్టు చెప్పారు. ఈ నెల 6న ఉదయం 9.30 గంటల నుంచి .. మధ్యాహ్నం 2 గంటల నుంచి రెండు విడతలు కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. అలాగే 7న ఉదయం 9.30 గంటలకు ఉంటుందని చెప్పారు.

# గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో బిజెపి కీలక నేతల పర్యటనలు

### మరో రెండు ప్రాంతాలలో ప్రధాని సభలకు ప్లాన్

### 6న నడ్డా, 10న అమిత్ షా రాక

### ప్రధాని పర్యటనలతో పెరిగిన జోష్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి ఆపరేషన్ తెలంగాణను ప్రారంభించింది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోడి రాష్ట్రంలో రెండుసార్లు పర్యటించారు. ఈ పర్యటనలతో నేతల్లో జోష్ పెరిగింది. మహబూబ్‌నగర్ పర్యటన తరువాత ఒక రోజు వ్యవధిలోనే మంగళవారం నిజామాబాద్‌లో పర్యటనను విజయవంతంగా పూర్తిచేస్తారు. వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. ప్రధాని మహబూబ్‌నగర్ పర్యటనలో ప్రధాని తెలంగాణాపై వరాలు కురిపించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డును ప్రకటించారు. అంతేకాకుండా గిరిజన యూనివర్సిటీని ప్రకటించారు. ఈ రెండు హామీలతో ఒకటి నిజామబాద్ జిల్లాలో, మరొకటి వరంగల్ జిల్లాలో కీలకంగా మార్పులు చోటు చేసుకుంటాయని బిజెపి నేతలు భావిస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పసుపుబోర్డుతో తమకు ఎంతో కలిసి వస్తుందని, రైతులను తమవైపు తిప్పుకోవచ్చునని భావిస్తున్నారు. ఇప్పటికే బిజెపి నేతలు మోడి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. మంగళవారం కూడా భారీగా ప్రారంభోత్సవాలను మోడి చేశారు. రాష్ట్రంలో మోడి సభలతో బిజెపి నేతల్లో జోష్ మొదలైంది. ఇదే జోష్‌ను మరింత ముందుకు తీసుకుని వెళ్లేందుకు నేతలు కసరత్తు ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ప్రధాన మంత్రి తెలంగాణలో మరో రెండు సభలు నిర్వహించేందుకు రాష్ట్ర నేతలు ప్రణాళికలు చేస్తున్నారు. అందులో భాగంగానే నిర్మల్, కరీంనగర్‌లలో ప్రధాని సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు, దీనికి సంబంధించి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదలచేస్తామని చెప్పున్నారు. మరోవైపు బిఆర్‌ఎస్, బిజెపి ఒక్కటేనని కాంగ్రెస్ ప్రకటిస్తున్న నేపథ్యంలో, దీన్ని తిప్పకొట్టేందుకు రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. అందులో భాగంగానే రాష్ట్రంలో బిజెపి నాయకత్వం పర్యటనలు షెడ్యూల్ ఖరారు అయ్యాయి. బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఈనెల 6వ తేదిన హైదరాబాద్ రానున్నారు. ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించడంతో పాటు గెలుపే లక్ష్యంగా నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు సమాచారం. ఆ తరువాత ప్రధాని సభలు నిర్మల్, కరీంనగర్‌లలో నిర్వహించే అవకాశం ఉందని నేతలు అంటున్నారు. 10వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటన ఖరారు అయింది. వీరితో పాటు కేంద్ర మంత్రులు, బిజెపికి సంబంధించిన పలువురు ముఖ్యమంత్రులు పర్యటనలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రధానంగా బిఆర్‌ఎస్ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బాగా తీసుకుని వెళ్లాలన్న లక్ష్యమని నేతలు అంటున్నారు. బిజెపి బిఆర్‌ఎస్ కాదని, బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతిని సైతం ఎండగట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో గెలిచి అధికారంలోకి వస్తామని, ఇందుకు అనుగుణంగా అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తుందని నేతలు పేర్కొంటున్నారు.

# ముఖాన్ని మెరిపించే ఫేషియల్ !



ముఖాన్ని అందంగా మెరిపించడానికి వివిధ రకాల ఫేషియల్స్‌కు ప్రయత్నించడం తెలిసిందే ఈ క్రమంలో బాగా ప్రాచుర్యం పొందిన ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. తక్కువ సమయంలో మోమునకు మెరిపించుకోవడానికి ఉపయోగపడే ఈ విధానం ద్వారా చర్మానికి చేకూరే ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**అసలేంటీ ఫేషియల్ ...** అతి తక్కువ సమయంలోనే చర్మానికి మెరుపును అందించడానికి తోడ్పడే వివిధ రకాల ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. ఇందులో భాగంగా గాఢత ఎక్కువగా ఉండే ఆక్సిజన్ పరమాణువులను ముఖం, మెడ వంటి బయటకు కనిపించే భాగాలపై స్ప్రే చేస్తారు. విటమిన్లు, ఖనిజాలు, అత్యవసర పోషకాలు. వివిధ మొక్కల సారం.. వంటి వాటితో కూడిన ఈ స్ప్రే చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు ముఖం ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అంతేకాదు చర్మంలోని ప్రది కణానికి ఆక్సిజన్‌ను అందించి లోపలి నుంచి మెరుపును అందిస్తుంది అంటున్నారు నిపుణులు.

**ప్రయోజనాలెన్నో.....** ఎలాగైతే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందో.. అలాగే ఆక్సిజన్ ఫేషియర్ కూడా చర్మ ఆరోగ్యాన్ని పెంచి మోముకు అందాన్ని చేకూర్చుతుంది. లైట్, సీరం, మసాజ్.. ఇలా మూడంచెల విధానం ద్వారా చేసే ఈ సౌందర్య చికిత్స వల్ల ఇంకా చాలా ఉపయోగాలే ఉన్నాయట.




❖ చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో కొలాజెన్ పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందించి వయసు పైబడిన ఛాయలఉు దరిచేరకుండా కాపాడుతుంది. అయితే ఇలా అందాన్ని పెంపొందించుకోవాలంటే చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలి. అందుకు ఆక్సిజన్ ఫేషియల్ ఎంతగాన్నో దోహదం చేస్తుంది.

❖ ఆక్సిజన్ ఫేషియల్ చర్మంపై పేరుకున్న, జిడ్డు, మలినాలు, మృతకణాలు వంటివి తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. ఇది మూసుకుపోయిన చర్మరంధ్రాలను తెరిచి చర్మ ఛాయను రెట్టింపఉు చేస్తుంది. అలాగే ఈ పద్ధతి చెంపలకు సహజసిద్ధమైన ఫేష్‌లా కూడా పనిచేస్తుంది.

❖ కాలుష్యం, వాతావరణ మార్పులు, వంటి వాటి వల్ల చర్మం తేమను కోల్పోవడం సహజమే. ఫలితంగా వివిధ రకాల సౌందర్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది మరి. అలా జరగకుండా చర్మం తిరిగి తేమను సంతరించుకోవాలంటే అది ఆక్సిజన్ ఫేషియల్‌తోనే సాధ్యపడుతుంది. ఇది చర్మం లోపలలి పొరలకు తేమనఉు అందించడంతోపాటు చర్మపు పిహెచ్ స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. తద్వారా ఎలాంటి సౌందర్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు.

❖ చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సౌందర్యపరమైన సమస్యలోన్ల మొటిమలు ప్రధానమైనవి మరి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు కూడా ఆక్సిజన్ ఫేషియల్ ఒక చక్కటి మార్గం.



❖. ఎలాంటి చర్మ సమస్యలైన త్వరగా నయం చేసే గుణం ఈ ఫేషియల్‌కు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఫేషియల్ తర్వాత ఈ జాగ్రత్తలు....** సాధారణంగా ఫేస్‌ప్యాక్, ఫేషియల్ చేసుకున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే సరైన సౌందర్య ప్రయోజనాలను పొందగలుగుతారు. అలాగే ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

❖. ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత చర్మానికి ఎండ తగలకూడదు. కాబట్టి, బయటకు వెళ్లినప్పుడఉు చర్మాన్ని వస్త్రంతో కవర్ చేసుకోవాలి. కుదరకపోతే సన్‌స్క్రీన్‌ను అప్లై చేసుకోవచ్చు. అలాగే చర్మంపై డస్ట్ పడకుండా జాగ్రత్త పడాలి.

❖. ఈ ఫేషియల్ తర్వాత కనీసం 6 నుంచి 7 గంటల వరకు రోజువారీ స్కిన్ కేర్‌కు దూరంగా ఉండాలి. ఒక రోజు వరకు చర్మానికి బ్లీచ్ ఉపయోగించకూడదు.

❖ కొన్ని సందర్భాల్లో జుట్టు ముఖానికి తగులుతుంది. దీనివల్ల కూడా ఫేషియల్ ప్రయోజనాలు దక్కవు. కాబట్టి, జుట్టు ముఖానికి తగలకుండా ముడి వేసుకోవాలి. అలాగే కొన్ని గంటల వరకు ఎలాంటి మేకప్ వేసుకోకూడదు.

❖ పడుకునేటప్పుడు శాటిన్ పిల్లో కవర్లను ఉపయోగించడం మంచిది. ఇవి మృదువుగా ఉండడం వలన్ల చర్మంతోపాటు జుట్టుకు పలు ప్రయోజనాలు చేకూతాయి. ఇక కొన్ని రోజుల వరకు కెవమికల్ పీల్ ఉపయోగించక పోవడం ఉత్తమం. ❑

# వినూత్న బోధనతో జాతీయ అవార్డు

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించడం పరిపాటే ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ఈ పురస్కారానికి 75 మందిని ఎంపిక చేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో 21 మంది మహిళా టీచర్లున్నారు. వారిలో ఏపి, తెలంగాణల నుంచి ఒక్కొక్కరికి చొప్పున మహిళా ఉపాధ్యాయులు ఈ అవార్డు అందుకున్నారు.

**పాఠాలే పాటలుగా..** సాధారణంగా పిల్లలకు టీచర్ అంటే ఒక రకమైన భయం ఉంటుంది. ఈభయంతోనే టీచర్ వస్తుందనగానే తరగతిలో ఎక్కడి వాళ్లక్కడ కూర్చుండిపోతారు. కానీ మురహరరావు ఉమాగాంధీ అనే టీచర్ మాత్రం స్కూల్లోకి అడుగుపెడుతుండనగానే..పిల్లలంతా ఆమె చుట్టూ చేరిపోతారు. ఎందుకో తెలుసా.. ఆమె ఆసక్తిగా చెప్పే పాఠాలు నేర్చుకోవడానికి! ఆమె అన్నా, ఆమె వినూత్న విద్యాబోధన అన్నా విద్యార్థులకు అంత ఇష్టం మరి! ప్రస్తుతం విశాఖపట్నం లోని జివిఎంసి శివాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తోన్న ఆమె. పాఠాల్ని పిల్లలకు ఇష్టమైన పాటలుగా మార్చి విద్యా బోధన చేస్తున్నారు. పిల్లలు చేసే అల్లరి పనులు, చిలిపి చేష్టల్ని గమనిస్తూ.. వాటిని పాటలుగా మార్చి పిల్లలు ముందు పాడి వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే చిన్నారుల్లో పాఠాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరగడం గుర్తించారామె. గత 12 ఏళ్లగా ఇదే తరహాలో విద్యా బోధన చేస్తోతన్న ఉమాగాంధీ 2014లో జిల్లా స్థాయిలో 2019లో రాష్ట్ర స్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయురాలి'గా అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి' పురస్కారం కూడా ఆమెను వరించింది. మా నాన్న స్ఫూర్తితో టీచర్ వృత్తిలోకి వచ్చాను. ఆయన కూడా పిల్లలకు ఆసక్తికరంగా విద్యాబోధన చేసేవారు. నేనూ అలాగే పిల్లలకు పాఠాలు చెప్పాలనుకున్నా. సీరియస్‌గా పాఠాలు చెప్తే వాళ్లు వినరు. అందుకే వాటిని పాటల రూపంలోకి మార్చి పాడి వినిపిస్తున్నా. ఇలా పుసనతకంలోని పాఠాలే కాదు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు. జాతీయ వేడుకలు, వంటి ప్రత్యేక సందర్భాల్నీ పాటలుగా మలిచి విద్యార్థులకు వాటి గురించి సులభంగా అర్థమయ్యేలా చేసునతన్నా. మరోవైపు విద్యార్థులు చురుగ్గా, ఆరోగ్యంగా ఉండేందుకు వారితో యోగా, ధాన్యం చేయిస్తున్నా.. అంటోన్న ఉమాగాంధీ..పిల్లల కోసం పలు పుస్తకాలఉు కూడా రాశారు.

2010లో ఎంఫిల్ చేసి గోల్డ్ మెడల్ అందుకున్న ఆమె. 2016లో డాక్టరేట్ పొందారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా పాటలు, రాసి, పాడిన ఆమెను.. జీవిఎంసి గతేడాది స్వచ్ఛ పురస్కా రంతో సత్కరించి గౌరవించింది.

**బాలికల సంఖ్యను పెంచి...** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉండదనేది చాలామంది భావన. ఈ ఆలోచనను తుడిచి పెట్టేస్తున్నారు నూగూరి అర్చన. మంచిరాసయల జిల్లా రెబ్బెనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తోన్న ఆమె. స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో సఫలీకృతురాలయ్యారు. ఉన్నట్లుండి బడి మానేస్తోన్న చిన్నారుల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని పరిష్కరించడంలో



పాటు, ఆయా పిల్లల తల్లిదండ్రుల్ని ఒప్పించి.. విద్యార్థుల్ని తిరిగి పాఠశాలలకు రప్పిస్తున్నా రామె. ఇలా 34 మంది పిల్లలున్న ఆ పాఠశాల విద్యా ర్థుల సంఖ్యను 275 మందికి పెంచారు అర్చన. వీరిలో 103 మంది బాలికలు న్నారు. 2000 నుంచి ఇదే స్కూల్లో టీచర్‌గా పనిచేస్తోన్న ఆమె. తన జీతం నుంచి 25 శాతం గిరిజన పిల్లల అభివృద్ధికి కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో కరాటే, డ్యాన్స్, పెయింటింగ్.. వంటి అంశాల్లో పట్టున్న నిపుణులతో తమ స్కూల్ విద్యార్థులకు ఆయా మెలకువలు నేర్పించడంతో పాటు.. రోడ్డు, రవాణా సదుపాయాల్లేక బడి మానేస్తోన్న గిరిజన చిన్నారఉుల కోసం ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటుచేసి.. వారి చదువుకు ఊతమిస్తు న్నారు. తమ స్కూల్లో చదివిన పిల్లలు. ప్రభుత్వ బోర్డింగ్ స్కూళ్లు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీటు సంపాదించేందుకు వీలుగా.. ముందు నుంచే వారికి సంబంధిత శిక్షణను ఇప్పిస్తున్నారు అర్చన. ప్రస్తుతం పిహెచ్‌డి చేస్తోన్నారు ఆమె. ❑



## చెలి చిట్కా



ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపోతాయి. ❑

# మంచే అయినా మించొద్దు !

ఆరోగ్యంపై ఆసక్తి.. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం వెరసి రకరకాల విత్తనాలు డైట్‌లో చేసుకోవడం ఇప్పుడు మామూలైంది. తినడం మంచిదే! అయితే మోతాదు మించితే అనారోగ్యాలకి దారితీస్తాయంటారు నిపుణులు.

**అవిసెలు :** వీటిల్లోని ఫైటో ఈస్ట్రోజెన్ హార్మోనుల్లో అసమతుల్యతను సరిచేస్తుంది నెలసరి తేడాలు, అధిక బరువు, గర్భధారణ సమస్యల్ని క్రమబద్ధీకరిస్తుంది. అయితే వీటిని స్పూనుకి మించి తతీసుకోకూడదు. లేదంటే వీటిలో కొద్ది పరిమాణంలో ఉండే సయానోజెనిక్ గ్లైకోసైడ్స్ మెటబాలిజంను దెబ్బతీస్తాయి.

**పొద్దుతిరుగుడు ...** వీటటిలోని ఒమెగా 6 ఫ్యాటటీ యాసిడున్ల శరీరానికి ఎంత మేలు చేస్తాయో మోతాదు పెరిగితే రక్తపోటుకి కారణమవుతాయి. వీటిననీ మితంగానే తినాలి.

**నువ్వులు :** నెలసరి మొదలయ్యాక అమ్మాయిలకు ఎక్కువ ఇచ్చే వాటిలోన్ల ఇదీ ఒకటి. దీనిలోని ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్‌లకు కాలిషియం అందిస్తాయి. మెగ్నీషియం, ఇతర మిటమిన్ల రక్తవృద్ధికి సాయపడతాయి. నెలసరి సమయంలో ఇచ్చే అజీర్తికి మంచి మందు తక్షణ శక్తినీ ఇస్తాయి. వీటిని రోజూ ఒకటిన్నర స్పూను వరకూ తతీసుకోవచ్చు. ❑



# చదువుతుంటే నిద్రొస్తుందా..

పిల్లలు ఎంతసేపైనా అల్లరి చేస్తారు. పుస్తకం తీయమంటే మాత్రం నిద్ర వస్తోందని చెబుతారు. పుస్తకంపైనే తూలిపడుతుంటారు. మీ ఇంట్లోనూ ఇదే పరిస్థితా? అయితే ఈ చిట్కాలు చూడండి.

◗ చదివేటప్పుడు నిటారుగా కూర్చోవాలి. దేనికీ చేరబడకూడదు. మంచం. సోఫాల మీద కూర్చొని చదివితే ఆ సౌకర్యానికి తెలియకుండానే నిద్రొచ్చేస్తుంది. అందుకే వవారు చదువుకునే స్థలం వీటికి దూరంగా ఉండాలి. ప్రత్యేకంగా ఓ బల్లను కానీ, చదువుకునే గదిని కానీ కేటాయస్తే మంచిది.

◗ టివి శబ్దాలు, ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల దగ్గరగా పుస్తకం పట్టుకుని కూర్చోనివ్వొద్దు. ఒక్క పది నిమిషాలు మమ్మీ అని మిమ్మల్ని ఒప్పించి రోజంతా వాటికి అతుక్కుపోతారు. అందుకే వీటికంటూ ప్రత్యేకంగా సమయానినన పెట్టుకోమనండి.



◗ రాత్రి పూట బోరింగ్ అనిపించే అంశాలు, సబ్జెక్టులు ఆసక్తిగా ఉండవు. అదే నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని పుస్తకం పట్టుకుంటే ఎక్కువసేపు చదవొచ్చు.

◗ వేరే పుస్తకం పక్కన పెట్టుకుని రన్నింగ్ నోట్స్ రాసుకుంటే చదివింది గుర్తుంటుంది. రాయడం ఎక్సర్‌సైజ్ వల్ల నిద్రా దరిచేరదు. అందుకే ఈ అలవాటు తప్పనిసరి చేయాలి.


◗ చదివేటప్పుడు కునుకు రాకుండా ఉండటానికి ప్రొటీన్ బార్లు, చాక్లెట్లు, నట్స్ అందుబాటులో ఉంచండి. వీటివల్ల శరీరం తొందరగా నిసరదావస్థలోకి జారకోదు. వీటిని తినడం వల్ల శక్తి లభిస్తుంది. నిద్రపోయే ముందు తప్పకుండా బ్రష్ చేసుకోమనండి. ❑

# ఈ కాలంలో తినాల్సిన పండ్లు

**వర్షాకాలంలో** వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాఆ గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్‌లో రోగనిరోధక శక్తి పెంచుకునేం దుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలోవచ్చేవ్యాధులనుదూరంగాఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలోరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.



**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లూ, మిన రల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీ ర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తిని పించాలి. దీంతో శరీ రానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుం టేనే మంచింది. ❑

# అష్ట మహిషులు

ఆధ్యాత్మికం

శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు. అష్టమహిషులు ఎవ రనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర.



వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మ సంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శ ప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను. శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమ యోచితముగా లౌక్యంగా మసలుకొనే వారు. ఏకకాలంలో అందరి హృద యాలలోను తిష్టవేసి ఆదరాభి మానా లు పొందారు. శ్రీకృష్ణుని భార్య లకు దాసీలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగతమిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టులను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑

# షాపింగ్‌కు వెళుతున్నారా..

అవసరం ఉన్నప్పటి కన్నా, బోర్ కొట్టినప్పుడు సరదాగా షాపింగ్ అంటూ కాలు బయటపెడుతుంటాం. ఈ అలవాటుతో అనవసర ఖర్చుల బారిన పడతాం. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఇంటికి కావలసిన లేదా వ్యక్తిగత, పిల్లల అవసరాలకు షాపింగ్ చేయాలను కుంటే ముందుగా ఓ పట్టిక తయారుచేయాలి. అందులో అతనయవసరమైన వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే నెలలో కూడా తీసుకోవచ్చు. అనే వాటిని పట్టిక నుంచి కొట్టేయాలి. దాంతో కొనాల్సిన వస్తువుల సంఖ్యతోపాటు అదనపు ఖర్చుకు కళ్లెం వేయొచ్చు. అలాగే పట్టికలోని వస్తువులన్నీ ఒకేచోట దొరికితే మరీ మంచిది. పదిచోట్ల తిరుగఉుతున్నప్పుడఉు కొత్త మోడల్స్ దుస్తులు లేదా యాక్సరీస్ వంటివి. అప్పటికి అనవసరమైనవి మనలలినన ఆకర్షిస్తాయి. దాంతో వాటినీ కొనాలనిపిస్తుంది. ఇదది ఖర్చును పెంచుతుంది. ముఖ్యమైన వాటిని మిస్ అవుతాం.



**బడ్జెట్‌తో...** బజారుకెళ్లేటప్పుడు బడ్జెట్ తప్పనిసరి. దానిని దాటకుండా జాగత్తపడుతూ షాపింగ్ చేయగలగాలి. ప్రతి నెలా ఆదాయం నుంచి ఇంటికి, పిల్లలకు కావాల్సిన వస్తువుల కోసం తీసిన నగదు నుంచి కొంత వీలైతే పొదుపు చేయాలి. ఇందుకు 50-30-20 నియమాన్ని పాటించాలి. 50% సామాన్లకు, 30 శాతాన్ని పిల్లలకు కావాల్సినవవి ఇప్పించడంతో షాపింగ్ ముగించాలి. బయటి ఆహారం కాకుండా వీలైనంత ఇంటి భోజనానినన పిల్లలకు అలవాటు చేస్తే ఆరోగ్యం సొంతమవుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది. మొత్తంపై 20 శాతాన్ని మిగల్చగలిగితే అనుకోకుండా ఎదురయ్యే అత్తయవసరాలకు వాటిని వినియోగించొచ్చు. లేదా పొదుపు ఖాతాలో చేర్చొచ్చు. నెలనెలా కట్టేయొచ్చనే ఆలోచనతో క్రెడిట్ కార్డు వంటివి వినియోగించకపోవడం మేలు. అప్పటికి అవసరం తీరినా, ఆ తర్వాత కార్డులో చెల్లించాల్సిన నగదుపై వడ్డీ, ఇతర చార్జీలు భారంగా మరే ప్రమాదం ఉంది. ❑



ఆసియా గేమ్స్‌లో మంగళవారం మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో తైపీకి చెందిన వెన్‌చీ సూతో ఆడుతున్న సింధు

# ఆసియా క్రీడల 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించిన పారుల్ చౌదరి

**హాంగ్జౌ, అక్టోబర్ 3:** ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ పారుల్‌చౌదరి 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించింది. 28 ఏళ్ల పారుల్ చౌదరి. జపాన్‌కు చెందిన రిరికా హిరోనకా రజతం, కజకిస్థాన్‌కు చెందిన కరోలిన్ కిప్కిరూయ్ కాంస్యం దక్కించుకున్నారు. ఈ రేసులో పసిడి కాంతులు విరజిమ్మిన పారుల్ చౌదరి 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ అంశంలో ఇప్పటికే రజతం సాధించింది. ఇవాళ్టి 5 వేల మీటర్ల రేసులో అద్భుత ప్రదర్శన కనబరిచిన పారుల్ రేసులో చాలా వరకు వెనుక ఉండిపోయింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న ఆమె ఫినిషింగ్ లైన్‌వరకు అదే ఊపు కొనసాగించింది. జపాన్ అథ్లెట్ హిరోనకాదే స్వర్ణం అని అందరూ భావించినా, అనూహ్యారీతిలో ఆమెను అధిగమించిన పారుల్ రేసులో విజేతగా నిలిచింది. ఈ స్వర్ణంతో భారత్ ఖాతాలోకి బంగారు పతకాల సంఖ్య 14కి పెరిగింది. ఓవరాల్‌గా 68 పతకాలతో భారత్ ఈ ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆతిథ్య చైనా, జపాన్, దక్షిణ కొరియా వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.



# అదరగొడుతున్న భారత్ మహిళల హాకీ జట్టు



## ఆసియాక్రీడల్లో వరుసగా నాలుగో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలోన్ల బారత మహిళల హాకీ జట్టు తమ జోరును కొనసాగిస్తుంది. హాంకాంగ్‌తో జరిగిన చివర్ పూల్ మ్యాచ్‌లో భారత జట్టు 13-0 విజయం సాధించింది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీంఇండియా ఈవిషయంతో తమ ఆత్మవిశ్వాసం మరింత పెంచుకుంది.

భారత జట్టులో వందనా కటారియా, దీపికా, దీప్‌గ్రేస్ ఎక్కా తలా మూడు గోల్స్‌తో అదరగొట్టారు. వీరు ముగ్గురుతోపాటు సంగీతా కుమారి రెండు గోల్స్, నవనీత్ కౌర్ ఒక్కగోల్ సాదించారు. కాగా పూల్ ఏలో భారత మహిళజట్టు 4విజయాలు సాధించి 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కాగా ప్రతి పూల్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జటున్ల సెమీఫైనల్‌కు అర్హత సాదించాయి. ఇక గురువారం జరగనున్న సెమీ ఫైనల్‌లో పూల్‌బి రన్నరప్‌తో భారత్ తలపడనుంది.

# సచిన్‌కు అరుదైన గౌరవం

## వన్డే ప్రపంచకప్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా నియామకం



**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్‌కు ఆరుదైన గౌరవం దక్కింది. రెండురోజుల్లో ప్రారంభం కాన్ను పురుషుల వన్డే ప్రకంచకప్ 2023కు గ్లోబల్ అంబాసిడర్‌గా సచిన్ నియమితుడయ్యాడు. ఈవిషయాన్ని ఐసిసి మంగళవారం ప్రకటించింది. గ్లోబల్ అంబాసిడర్ హోదాలో సచిన్ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ప్రపంచ కప్ ట్రోఫీతోపాటు మైదానంలోకి వస్తాడు. ఈసందర్భంగా సచిన్ వరల్డ్‌కప్ ప్రారంభాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఐసిసి ప్రకటించిన వరల్డ్‌కప్ ఐసిసి అంబాసిడర్ల జాబితాలో విండీస్ దిగ్గజం విలియం రిచర్డ్, సౌతాఫ్రికా లెజెండ్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ,ఆస్ట్రేలియా మాజీ సారథి ఆరోన్ ఫించ్, శ్రీలంక స్పిన్ గ్రేట్ ముత్తయ్య మురళీథరన్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్, టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ సురేష్ రైనా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ సారథి మిథాలి రాజ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ మొహ్మద్ హాఫీజ్ ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన అన్నూరాణి


## మహిళల జావెలిన్ త్రోలో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఏషియన్ గేమ్స్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. మహిళల జావెలిన్ త్రోలో అన్నూరాణి స్వర్ణపతకం సాధించింది. ఫైనల్లో అన్నూ 62.92 మీటర్ల దూరం వరకు జావెలిన్ (బల్లెం) విసిరి, ఈసీజన్ అత్యుత్తమ ద్రర్శన నమోదు చేసింది. ఆసియా క్రీడల మహిళల జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు ఇదే తొలిస్వర్ణం కావడం విశేషం. అన్నూరాణి తన నాలుగో ప్రయతననంలో ఈసూపర్‌త్రో విసింది. చైనాకు చెందిన హుయిహుయిల్యూ 61.29 మీటర్లతో కాంస్యం దక్కించుకుంది. కాగా అన్నూరాణి గెలుచుకున్న స్వర్ణంతో ఆసియా క్రీడలోన్ల భారత్ పసిడి పతకాల సంఖ్య 15కి పెరిగింది.



# భారత్ ఆర్థిక వృద్ధి 6.3శాతమే: వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంకు వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023-24 6.3శాతం వృద్ధిని నమోదు కావొచ్చని పేర్కొంది. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, దేశీయ డిమాండ్ ఇందుకు కారణమని పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం సవరించి 5.9శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు ఓ నివేదిక విడుదల చేసింది. ప్రపంచ భౌగోళిక సవాళ్ల ఎదురవుతున్నా భారత్ వృద్ధిని నమోదు చేయగలదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. స్వల్పకాలంలో కొన్ని సవాళ్లు ఎదురైనా, కొనుగోళ్లు, ప్రైవేట్ పెట్టుబడులతో భారత్‌కు అనుకూల వాతావరణం నెలకొందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. తదుపరి రెండేళ్ల పాటు పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి 6.4శాతం, 6.5శాతం చొప్పున నమోదు కావొచ్చని పేర్కొంది. ఒకవైపు అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ, జి20 దేశాల్లో వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలుస్తోందని, అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు కంటే రెట్టింపు వృద్ధితో దూసుకెళ్తుతోందని తన నివేదికలో పేర్కొంది. అంతకుముందు ఏప్రిల్ నెల సమీక్షలో భారత వృద్ధి అంచనాలను ప్రపంచబ్యాంకు తగ్గించింది. 6.6శాతంగా ఉన్న అంచనాలను 6.3శాతానికి కుదించింది. ఓ వైపు వృద్ధి అంచనాలను స్థిరంగా ఉంచిన ప్రపంచ బ్యాంకు, ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం పెంచింది. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడం, ప్రభుత్వ చర్యల కారణంగా వస్తువుల సరఫరా మెరుగు పడుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఏప్రిల్‌లో 5.2శాతంగా ఉన్న ద్రవ్యోల్బణ అంచనాలను తాజాగా 5.9శాతానికి పెంచింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా జులైలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఆగస్టులో తగ్గినప్పటికీ, మిగిలిన నెలల్లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది.



అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరల పెరుగుదల ఆందోళనకరం కానుందని పేర్కొంది. వచ్చే యేడాదికి 4.7శాతం, ఆ మరుసటి ఆర్థిక సంవత్సరంలో 4.1శాతంగా ద్రవ్యోల్బణం నమోదు కావొచ్చని ప్రపంచబ్యాంకు పేర్కొంది.

# పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా సెప్టెంబరులో ఏకంగా 1,056 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం, ఆగస్టులో నమోదైన 1,058 కోట్ల కంటే లావాదేవీల సంఖ్య తగ్గాయి. దాంతో వరుసగా రెండవ నెల వెయ్యి కోట్ల కంటే ఎక్కువ యుపిఐ లావాదేవీలు జరిగాయి. విలువ ప్రకారం, సెప్టెంబరులో జరిగిన యుపిఐ లావాదేవీల విలువ రూ.15.80 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆగస్టులో రూ.15.76 లక్షల కోట్ల కంటే స్వల్పంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరిగేందుకు ప్రధానంగా పర్సన్-టూ-మర్చంట్ (పి2ఎం) లావాదేవీల వృద్ధే కారణమని ఎన్‌పిసిఐ అభిప్రాయపడింది. ఆగస్టు నాటికి ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, ఫోన్ పే దాదాపు 500 కోట్ల యుపిఐ లావాదేవీలను నమోదుచేసింది. ఇది మొత్తం యుపిఐ లావాదేవీల్లో 47శాతం వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత గూగుల్‌పే 380 కోట్లు, పేటిఎం 150 కోట్ల లావాదేవీలను కలిగి ఉన్నాయి. పిడబ్ల్యుసి ఇండియా నివేదిక ప్రకారం, దేశంలో యుపిఐ లావాదేవీలు 2026-27 నాటికి రోజుకు 100 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది దేశంలోని రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు 90 శాతానికి సమానం.




# ఎఫ్‌డిలపై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీ రేట్ల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 3:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రెండు ప్రత్యేక ఎఫ్‌డిలపై ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. 35 నెలలు ఎఫ్‌డిపై సాధారణ డిపాజిటర్లకు అందించే వడ్డీని 7.20శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ కాల వ్యవధితో చేసే డిపాజిట్లపై 7.15శాతం మాత్రమే వడ్డీని ఇకపై చెల్లించనుంది. అలాగే 55 నెలలు కాలవ్యవధితో ఉండే ఎఫ్‌డిపై అందించే వడ్డీని 7.20శాతానికి తగ్గించింది. ఇక మిగిలిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగనుంది. ప్రస్తుతం యేడాది నుంచి 15 నెలల కాలం మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 6.60శాతం వడ్డీని అందిస్తోంది. అదే సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అధికంగా 7.10శాతం వడ్డీని ఇస్తోంది. రెండేళ్ల ఒక రోజు నుంచి 2 సంవత్సరాల 11 నెలల కాలవ్యవధి డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటీజన్లకు 7.50శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. మూడు సంవత్సరాల ఒక రోజు నుంచి 4 సంవత్సరాల 7 నెలల కాల వ్యవధికి గానూ 7.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీని ఇస్తోంది. ఐదు సంవత్సరాల ఒకరోజు నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీని ఇస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 316.31 పాయింట్లు క్షీణించి 65,512.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 105.55 పాయింట్లు క్షీణించి 19,528.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.20 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్ఎం, ఐటిసి, టాటా స్టీల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వివిధ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు మంజూరు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. కొత్తగా ఎయిర్ పోర్టు ప్రాజెక్టులకూ నిధులు అందిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ షేరు రూ.251.75 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఆభరణ విక్రయశాలలు నిర్వహిస్తున్న వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ షేర్లు మంగళవారం తొలిసారి మార్కెట్లో లిస్టయ్యాయి.



# ఐదు నెలల కనిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ తయారీ రంగ కార్యకలాపాలు సెప్టెంబరులో ఐదు నెలల కనిష్టానికి పడిపోయాయి. అయినప్పటికీ కొనసాగుతున్న మెరుగైన డిమాండ్ కారణంగా భారత్ తయారీ రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 57.5 పాయింట్ల వృద్ధిని సాధించింది. అంతకు ముందు ఆగస్టు నెలలో నమోదైన 58.6 పాయింట్ల కంటే తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ నెలవారీ సర్వే మంగళవారం వెల్లడించింది. కొత్త ఆర్డర్లు నెమ్మదించడమే ఇందుకు కారణం.అయితే డిమాండ్, ఉత్పత్తి రెండూ గణనీయంగా పుంజుకున్నాయి. అలాగే ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా, పశ్చిమాసియాల్లో కొత్త వ్యాపారాల్లో లాభాలు సానుకూలంగా ఉన్నట్లు కంపెనీ పేర్కొన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. అధిక డిమాండ్ కారణంగా ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడినప్పటికీ, ధరలు పెరిగేందుకు ఇది కారణంగా నిలిచిందని పొలియానా అభిప్రాయపడ్డారు. రానున్న 12 నెలలు డిమాండ్ మెరుగ్గా ఉంటుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, తక్కువగా ఉంటే క్షీణతగా పరిగణిస్తారు.



## వాణిజ్యం

# ఆర్బిట్రేషన్ కేసులో 'అనిల్'కు ఊరట

**కోల్‌కతా, అక్టోబరు 3:** అంబానీ సోదరుడు అనిల్ చాలా కాలంగా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న విషయం విదితమే. ఆయనకు చెందిన అనేక వ్యాపారాలు ఇప్పటికే మూతపడడం లేదా వేరొకరికి విక్రయించడం జరిగింది. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపులో భాగమైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు భారీ ఊరట లభించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్ప్(డివిసి)కి వ్యతిరేకంగా జరిగిన ఆర్బిట్రేషన్ కేసులో కోల్‌కతా హైకోర్టు అనిల్ అంబానీ సంస్థకు అనుకూలంగా తీర్పును ప్రకటించింది. దీంతో రూ.1,354 కోట్ల ఆర్బిట్రేషన్ కేసులో అనిల్ అంబానీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చట్టపరమైన విజయం లభించింది. పశ్చిమ బెంగాల్‌లోని రఘునాథపూర్‌లో థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.3,750 కోట్ల విలువైన కాంట్రాక్టును దక్కించుకున్నప్పటి ఈ వివాదం ఒక దశాబ్ద కాలం కొనసాగింది. దురదృష్టవశాత్తు, ప్రాజెక్ట్ అనేక వివాదాలు, జాప్యాలను ఎదుర్కొంది. దీంతో డివిసి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి నష్టపరిహారాన్ని కోరింది. అయితే రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుకు వ్యతిరేకించింది. దీంతో విషయం మధ్యవర్తిత్వానికి దారితీసింది. చివరకు ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ తీర్పు అనిల్ అంబానీ సంస్థకు అండగా నిలిచింది. అనేక దఫాల న్యాయపోరాటాల తర్వాత కోల్‌కతా హైకోర్టు సూచించిన విధంగా డివిసి నుంచి మిగిలిన రూ.405 కోట్లను రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్వీకరించే దశలో ఉంది. రిలయన్స్ అధికారిక ప్రకటన ప్రకారం మొత్తం రూ.1,35 కోట్లలో బ్యాంకు గ్యారెంటీలు, ఇప్పటి వరకు వడ్డీని పొందనుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రస్తుతం తీర్పును పరిశీలిస్తోంది. తీర్పుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తానికి చాలా కాలం తర్వాత అనిల్ అంబానీ కంపెనీ పెద్ద విజయాన్ని నమోదు చేసింది.



# జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా బంపర్ లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 3:** జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. ఈ స్టాక్ ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో షేర్లు అరంగేట్రం చేసింది. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.119 ధరకు విక్రయించినప్పటికీ 20.2 శాతం ప్రీమియం ధర రూ.143 వద్ద మార్కెట్లోకి ప్రీమియం ధరకు అడుగుపెట్టింది. ఈ ఐపిఒ సెప్టెంబరు 25న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 27న ముగిసింది. కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాండ్ ధరను రూ.113-119గా నిర్ణయించిన విషయం విదితమే. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒ పబ్లిక్‌ఇష్యూలో 75శాతం కంటే తక్కువ కాకుండా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు (క్యుఐబి), 15శాతం కంటే ఎక్కువ అని సంస్థాగత పెట్టుబడిదారులకు (ఎన్ఐఐ), రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఆఫర్‌లో 10శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా మర్కెట్ల నుంచి కంపెనీ రూ.2,800 కోట్లను సమీకరించింది. ఇది మొత్తం తాజా ఈక్విటీ ఇష్యూను కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తాన్ని కంపెనీ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన జెఎస్‌డబ్ల్యూ ధర్మతర్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. దీనికి తోడు వాటి రుణాల చెల్లింపుల కోసం ఐపిఒ సొమ్మును కొంతమేర వినియోగించనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో వెల్లడించింది. ఎల్‌పిజి టెర్మినల్ విస్తరణ, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ స్థాపనతో సహా జైగర్ పోర్ట్‌లో ప్రతిపాదిత విస్తరణ/అప్‌గ్రేడేషన్ పనుల కోసం తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.